AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary

epaper.aakshitha.com

akshithanews akshithatelugudaily

సంపుటి : 15 సంచిక : 22 | మంగళవారం 22, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00






## దేశ భద్రత, ప్రజల రక్షణలో

# పోలీసుల పాత్ర ఎనలేనిది



శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం నివాళులర్పించారు.

- ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారంటే పోలీసులే కారణం
- రాష్ట్ర అభివృద్ధిలోనూ పోలీసులదే కీలక బాధ్యత
- శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడి అవకాశాలు
- అమరులైన పోలీస్ కుటుంబాలను ఆదుకుంటాం
- మరణించిన పోలీస్ కుటుంబాలకు 2కోట్ల వరకు సాయం
- అమరపోలీసులకు నివాళి అర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

## సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

- చెత్త తరలింపు..విద్యుత్ ఉత్పత్తిపై పరిశీలన
- అతిపెద్ద మాసో ప్లాంట్ పనీతిరుపై అధ్యయనం

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను మంత్రుల బృందం సందర్శించింది. అలాగే అక్కడ చెత్త సేకరణ, మురికి నీటి నిర్వహణ తదితర పద్ధతులను కూడా పరిశీలించింది. సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది.



వార్త 2లో

## హిందూదేవాలయాలపై దాడులు దుర్మార్గం

- నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వం
- గవర్నర్‌ను కలిసి విన్నవించిన బిజెపి బృందం

హిందూ దేవాలయాల మీద కొంతమంది దాడి చేస్తున్నారని.. దీనిపై ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు ఉపేక్షించడం సరికాదన్నారు. సోమవారం ఉదయం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు.. ముత్యాలమ్మ గుడిపై జరిగిన దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం నేతలు రాజ్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు.



వార్త 2లో



## రైతుబంధు ఎగిరిపోయింది

- రాబందుల రెక్కల చప్పుడు మిగిలింది
- ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

అసెంబ్లీ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ చేసిన నినాదం గుర్తుందా అంటూ ఎక్స్ వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతుబంధు రాదని తామన్నామని, ఇప్పుడు అదే అక్షర సత్యం అయిందని విమర్శించారు. ఎకరానికి రూ.15 వేలు ఇస్తామన్నవారు, రూ.10 వేలకే ఎగనామం పెట్టారని పేర్కొన్నారు. 'రైతుబంధు కావాలా..? రాబందు కావాలా..? ఎన్నికల ముందు బీఆర్ఎస్ ఇచ్చిన నినాదం గుర్తుందా..? రైతుబంధు ఎగిరిపోయింది..రాబందుల రెక్కల చప్పుడే మిగిలింది! నమ్మి నానబోస్తే పుచ్చి బుర్రలైనట్టుంది పరిస్థితి..! ఎకరానికి రూ.15వేలు ఇస్తామని ఊదరగొట్టి..ఉన్న పదివేలు ఊడగొట్టారు..! పంట పెట్టుబడి ఎగ్గొట్టడం అంటే..అన్నదాత వెన్ను విరవడమే..! రైతు ద్రోహి కాంగ్రెస్..చరిత్ర నిండా అనేక రుజువులు..ఇప్పుడు ఇంకొకటి ! రైతు ద్రోహి సీఎం రేవంత్ రెడ్డిని వదిలేదే లేదు' అని కేటీఆర్ తన ఎక్స్ పోస్ట్‌లో విమర్శలు గుప్పించారు. రైతు భరోసా నిబంధనలంటూ కమిటీలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని బీఆర్ఎస్ విమర్శించింది. ఆదివారం వివిధ జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు నిరసనలు తెలిపాయి.



## గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ

వార్త 2లో



## గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం

- సుప్రీంకోర్టు కేసును తిరస్కరించలేదు
- దీనిపై న్యాయ పోరాటం ఉధృతం చేస్తాం
- బండి, రేవంత్ ఇద్దరూ దోస్తులే
- విద్యుత్ ఛార్జీలు పెంచితే ఊరుకోం
- మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

వివరాలు 4లో..



2

## జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి

వార్త 3లో

## ప్రశాంతంగా తొలిరోజు గ్రూపు-1 పరీక్షలు

### అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం

తెలంగాణలో తొలిరోజు గ్రూప్-1 పరీక్ష ముగిసింది. పరీక్షకు వెళ్లే అభ్యర్థులకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. పరీక్షను వాయిదా వేసేందుకు నిరాకరించింది. దీంతో షెడ్యూల్ ప్రకారం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు మెయిన్స్ పరీక్షలు మొదలయ్యాయి. ఈ నెల 27 వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి.

## అంతర్జాతీయ ప్రమాణాలతో ఇక్కడ విద్య



### శంకుస్థాపన చేసిన సిఎం రేవంత్ రెడ్డి

రంగారెడ్డి, అక్షిత ప్రతినిధి :

రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనానికి సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలీసుల పిల్లలకు ఇక్కడ విద్య అందించనున్నారు. పోలీసులు, ఎక్సైజ్, ఎస్పీఎఫ్ ఉద్యోగుల పిల్లలు ఇక్కడ విద్యనభ్యసించనున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు. పోలీసుల సంక్షేమం కోసం ఆలోచించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఈ నేపథ్యంలోనే యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు శంకుస్థాపన చేశామన్నారు. 2014లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఫ్రెండ్లీ పోలీసింగ్ అంటూ గత ప్రభుత్వం పార్టీ కోసం పోలీసులను ఉపయోగించుకుంది తప్ప.. ప్రజా సంక్షేమం కోసం కాదని విమర్శించారు. ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పని చేస్తున్న పోలీసులకు అభినందనలు తెలిపారు.

# సియోల్‌లో మంత్రుల బృందం పర్యటన

## చెత్త తరలింపు..విద్యుత్ ఉత్పత్తిపై పరిశీలన

## అతిపెద్ద మాసో ప్లాంట్ పనీతిరుపై అధ్యయనం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే మాపో రిసోర్స్ రికవరీ ప్లాంట్‌ను మంత్రుల బృందం సందర్శించింది. అలాగే అక్కడ చెత్త సేకరణ, మురికి నీటి నిర్వహణ తదితర పద్దతులను కూడా పరిశీలించింది. సియోల్‌లో తెలంగాణ మంత్రులు, అధికారుల బృందం పర్యటిస్తోంది. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, పలువురు ఎమ్మెల్యేలు, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దానకిషోర్, జీహెచ్‌ఎంసీ, మూసీ రివర్‌ఫ్రంట్ అధికారులు ఈ బృందంలో ఉన్నారు. మాపో ప్లాంట్‌లో రోజుకు వెయ్యి టన్నుల వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి విద్యుదుత్పత్తి చేస్తున్నారు. వ్యర్థాల రీసైక్లింగ్‌కు వేస్ట్ టు ఎనర్జీ టెక్నాలజీని సియోల్ నగరపాలక సంస్థ వాడుతోంది. పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. మరో 10 ఏళ్లలో పూర్తిగా భూ ఉపరితలం నుంచి తొలగించి భూగర్భంలో అతిపెద్ద ప్లాంట్‌ను నిర్మించేందుకు సియోల్ నగర పాలక సంస్థ ప్రయత్నాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మాపో ప్లాంట్ పనితీరును అధ్యయనం చేసేందుకు తెలంగాణ మంత్రుల బృందం వెళ్లింది. ఈ సందర్భంగా దానకిషోర్ మాట్లాడుతూ సియోల్, హైదరాబాద్ నగర నమూనాలు ఒకేలా ఉంటాయని తెలిపారు. సియోల్‌లో సుమారు 10వేల మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి నగరంలోని నాలుగు వైపులకు తరలిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌లో దాదాపు 8వేల మెట్రిక్ టన్నులు సేకరించి ఒకే వైపునకు తీసుకెళ్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నగరం చుట్టూ నాలుగు ప్రదేశాలను గుర్తించినట్లు వివరించారు. నగరంలోని చెత్తను నాలుగు వైపులకు పంపించడం ద్వారా రవాణా ఖర్చులు తగ్గుతాయన్నారు. హైదరాబాద్ నగరం, తెలంగాణ ప్రజల భావితరాల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మూసీ నదిని ప్రక్షాళన చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సియోల్‌లో చెయోంగ్ గయ్ చియోన్ నదిని ఆయన పరిశీలించారు.

# హిందూ దేవాలయాలపై దాడులు దుర్మార్గం

## నిమ్మకు నీరెత్తినట్లుగా ప్రభుత్వం

## గవర్నర్‌ను కలిసి విన్నవించిన బిజెపి బృందం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

హిందూ దేవాలయాల మీద కొంతమంది దాడి చేస్తున్నారని.. దీనిపై ప్రభుత్వం నిమ్మకునీరెతినట్లు వ్యవహరిస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు ఉపేక్షించడం సరికాదన్నారు. సోమవారం ఉదయం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు.. ముత్యాలమ్మ గుడిపై జరిగిన దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం నేతలు రాజ్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. ముత్యాలమ్మ గుడి మీద దాడి చేస్తే నిందితుడిని పిచ్చోడని ముద్ర వేసి వదిలేసే ప్రయత్నం చేశారని ఈటల మండిపడ్డారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కొంతమంది చేస్తున్నారన్నారు.శాంతియుతంగా ర్యాలీ తీస్తుంటే పోలీసులు దుర్మార్గంగా లాఠీ ఛార్జ్ చేసి అరెస్టులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రదాడులకు నగరంలో ఎంతో మంది బలయ్యారన్నారు. మళ్లీ అలాంటి దాడులకే దుర్మార్గులు కుట్ర చేస్తున్నారని.. నిందితులను కఠినంగా శిక్షించాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సూచించాలని గవర్నర్‌ను కోరామన్నారు. పోలీసులే మఫ్టీలో రెచ్చగొట్టి ర్యాలీలో దాడులు, లాఠీఛార్జ్ జరిగేలా చేశారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. హిందూ దేవాలయాల మీద దాడి జరిగితే సీఎం రేవంత్ ఇంత వరకు ఖండించలేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలన రాష్ట్రంలో కొనసాగుతోందన్నారు. హిందూ దేవాలయాల మీద దాడి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిందితుల మీద ప్రభుత్వం కేసు పెట్టకుండా ఏం చేస్తోందని ప్రశ్నించారు. వంద మంది నగరంలో దాడులకు కుట్ర చేసినట్లు తెలుస్తోందని.. రాష్ట్ర ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని నిలదీశారు. 'దేవాలయాల మీద దాడి మా తల్లి మీద దాడిలా భావిస్తాం... తిప్పికొడతాం' అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం బీజేపీ బృందం డీజీపీ ఆఫీసుకు బయలుదేరింది. గవర్నర్ కార్యాలయం నుంచి డీజీపీ ఆఫీస్‌కు ఒకే కారులో ఎంపీలు రఘునందన్ రావు, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర రెడ్డి, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు వెళ్లారు. ఈ సందర్భంగా నేతలున్న కారును ఎంపీ రఘునందన్ రావు స్వయంగా నడిపారు. కాసేపటికే డీజీపీ కార్యాలయానికి చేరుకున్న తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీల బృందం.. డీజీపీ జితేందర్‌ను కలిశారు. ముత్యాలమ్మ గుడి ఇష్యూ, హిందూ సంఘాల లాఠీఛార్జ్ అక్రమ కేసులపై ఫిర్యాదు చేశారు. బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.

# గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

## మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ

## యధాతథంగా గ్రూప్ పరీక్షల నిర్వహణ

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సోమవారం నుంచి జరగాల్సిన
గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు లైన్ క్లియర్ అయింది. మరికొద్ది గంటల్లో పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రస్తుత దశలో పరీక్షల నిర్వహణలో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈనెల 27వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టీజీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. పరీక్షల వాయిదాకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించడంతో దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం టీజీపీఎస్సీ పూర్తి ఏర్పాట్లు చేసింది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను టీజీపీఎస్సీ ఏర్పాటుచేసింది. అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు శాఖ తెలిపింది. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారు. 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి.

# దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిది



- ప్రజలు ప్రశాంతంగా ఉంటున్నారంటే పోలీసులే కారణం
- రాష్ట్ర అభివృద్దిలోనూ పోలీసులదే కీలక బాధ్యత
- శాంతిభద్రతలతోనే రాష్ట్రానికి పెట్టుబడి అవకాశాలు
- అమరులైన పోలీస్ కుటుంబాలను ఆదుకుంటాం
- మరణించిన పోలీస్ కుటుంబాలకు 2కోట్ల వరకు సాయం
- అమరపోలీసులకు నివాళి అర్పించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు.



విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. విధి నిర్వహణలో అసువులుబాసి అమరులైన పోలీసులకు సీఎం నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ ప్రసంగిస్తూ.. అమరులైన పోలీస్ అధికారులందరికీ ప్రభుత్వం తరపున ఘన నివాళులర్పించారు. 140 కోట్ల దేశ జనాభా ప్రశాంతంగా ఉంటున్నారంటే అందుకు పోలీసులే కారణమన్నారు. రాష్ట్రం అభివృద్ధి పదంవైపు నడవాలంటే పోలీసులు కీలకమన్నారు. నిరుద్యోగుల సమస్య, శాంతి భద్రత లేని రాష్ట్రం ఉంటే పెట్టుబడులు రావని.. రాష్ట్రం అభివృద్ధికి పోలీసులు నిరంతరం శ్రమిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ.కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు.'పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవ ద్దని కోరుతున్నానని అన్నారు. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారని హెచ్చరించారు. తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్



మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్‌ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుపుకోవడంలో పోలీసుల సేవలు మరచిపోలేము. జీతం కోసం వారు పనిచేయడం లేదని అన్నారు. బాధ్యతాయుతంగా భావించి సేవలు అందిస్తున్నారు' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. తీవ్రవాదులు, మావోయిస్టు చేతుల్లో మరణించిన అధికారులను స్మరించుకోవడం అందరికి స్ఫూర్తిదాయకమన్నారు. సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోతు న్నాయని.. డ్రగ్స్ మహమ్మారి యువతపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు.దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నామన్నారు. మందిరాల మీద, మజీద్‌ల మీద దాడులు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ఇటీవల ముత్యాలమ్మ గుడిపై దాడి చేసిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. శాంతి భద్రతలు తమ చేతిల్లోకి తీసుకునే వారి పట్ల కఠినంగా ఉండాలని తెలిపారు. వివిధ పండుగలు ప్రశాంతంగా జరుకోవడంలో పోలీస్ సేవలు మరచిపోలేమని కొనియాడారు. జీతం కోసం పోలీస్ సిబ్బంది పనిచేయడం లేదని.. బాధ్యతాయుతంగా భావించి పోలీసులు సేవలు అందిస్తున్నారన్నారు. క్రిమినల్స్‌తో పోలీసులు ఫ్రెండ్లీగా ఉండడం కాదని.. బాధితులతో ఫ్రెండ్లీగా ఉండాలని సూచించారు. క్రిమినల్స్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. పోలీస్ కుటుంబాల కోసం యంగ్ ఇండియా స్కూల్‌ను ఈరోజు ప్రారంభిస్తున్నామన్నారు. 50 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని.. ఈరోజు పునాది వేస్తున్నామన్నారు. వచ్చే అకాడమీ నుంచి విద్యా సంస్థ ప్రారంభిస్తామని చెప్పారు.




నేరగాళ్ల పట్ల కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. 'పోలీస్ సమస్యలు ఏమున్నా నా దగ్గరికి తీసుకువస్తే నేను పరిష్కరిస్తాను' అని తెలిపారు. వీర మరణం పొందిన పోలీస్ కుటుంబాలకు ఇక నుంచి కోటి రూపాయలు నష్ట పరిహారం అందజేయనున్నట్లు ప్రకటించారు. కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్‌కు కోటి రూపాయలు, సబ్ ఇన్‌స్పెక్టర్, ఇన్‌స్పెక్టర్‌లకు కోటి 25 లక్షలు, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, ఎస్పీలకు కోటి 50 లక్షలు, ఐపీఎస్ కుటుంబాలకు 2 కోట్లు ఇస్తామని.. అలాగే శాశ్వతంగా అంగవైకల్యం పొందిన కుటుంబాలకు కూడా నష్ట పరిహారం చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఇంతే కాకుండా చనిపోయిన కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది మొత్తం 214 మంది పోలీసులు అమరులు అయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఒక పోలీస్ అధికారి ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రవీణ్ అనే కానిస్టేబుల్ అమరుడు అయ్యారని.. వారి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించిందని చెప్పారు. తెలంగాణ పోలీస్ శాఖ శాంతి భద్రతల విషయంలో ఎక్కడ రాజీపడడం లేదని స్పష్టం చేశారు. సైబర్ సెక్యూరిటీ వింగ్ ఏర్పాటు.. వాటికి కావాల్సిన సౌకర్యాలు అన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీస్ శాఖ ముందు వరుసలో ఉందని డీజీపీ జితేందర్ పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమర వీరులను స్మరించుకోవడం మన బాధ్యత అని డీజీపీ జితేందర్ అన్నారు. దేశ వ్యాప్తంగా ఈ ఏడాది 214 మంది పోలీసులు అమరులయ్యారని చెప్పారు. తెలంగాణ రాష్టం నుంచి ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. సైబర్ నేరాలను అరికట్టడంలో తెలంగాణ పోలీసు శాఖ ముందు వరుసలో ఉందని వివరించారు.



# ప్రశాంతంగా తొలిరోజు గ్రూపు-1 పరీక్షలు

## అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన సిఎం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో తొలిరోజు గ్రూప్-1 పరీక్ష ముగిసింది. పరీక్షకు వెళ్లే అభ్యర్థులకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. పరీక్షను వాయిదా వేసేందుకు నిరాకరించింది. దీంతో షెడ్యూల్ ప్రకారం సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు మెయిన్స్ పరీక్షలు మొదలయ్యాయి. ఈ నెల 27 వరకు ఈ పరీక్షలు కొనసాగనున్నాయి. పలు చోట్ల పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన అభ్యర్థులను పోలీసులు కేంద్రాల్లోకి అనుమతించలేదు. పలుచోట్ల అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో వారిని సిబ్బంది పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించలేదు. ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా గేట్లు తాళం వేయడంతో అక్కడే ఉన్న సిబ్బందిని అభ్యర్థులు చాలాసేపు వేడుకున్నారు. గేటు పట్టుకుని రోదిస్తూ దయచేసి పంపించాలని వేడుకున్నారు. కానీ నిబంధనల ప్రకారం అనుమతించేది లేదని సిబ్బంది చెప్పారు. దీంతో చాలామంది వెనుతిరిగారు. సికింద్రాబాద్‌లోని పరీక్షా కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన మాథ్యూస్ అనే అభ్యర్థిని పోలీసులు అనుమతించలేదు. దీంతో గోడ దూకి పరీక్ష కేంద్రం వైపు పరుగులుపెట్టాడు. ఇది గమనించిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని బేగంపేట పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దుండిగల్‌లో ఓ అభ్యర్థిని పొరపాటున తన పరీక్షా కేంద్రానికి కాకుండా వేరే పరీక్షా కేంద్రానికి వెళ్లింది. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఓ పోలీసు సిబ్బంది విషయం తెలుసుకుని ఆమెకు సాయం చేశాడు. వెంటనే ఆమెను తన బైక్‌పై ఎక్కించుకుని సకాలంలో సరైన పరీక్షా కేంద్రం వద్ద దింపాడు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు సంబంధించిన పిటిషన్లు సుప్రీంకోర్టులో విచారణకు ఉండటంతో పరీక్ష వాయిదా పడుతుందేమోనని అనుకున్నారు.నవంబర్ 20లోగా విచారణ పూర్తి చేయాలని హైకోర్టును సుప్రీంకోర్టు ఆదేశించింది. ఇప్పటికే అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకున్న నేపథ్యంలో.. ఈ దశలో పరీక్షల వాయిదాపై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు పేర్కొంది. దీంతో షెడ్యూల్ ప్రకారం గ్రూప్-1 పరీక్షలు మొదలయ్యాయి. పరీక్ష వాయిదా వేయాలని ఆందోళనలు జరుగుతున్న నేపథ్యంలో ఎగ్జామ్ సెంటర్ల వద్ద పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల వద్ద బీఎన్‌ఎస్‌ఎస్ 163 సెక్షన్ విధించారు. ఎగ్జామ్ హాల్, చీఫ్ సూపరింటెండెంట్, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనించారు. ఇదిలావుంటే పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. 'గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు హాజరవుతున్న అభ్యర్థులకు నా శుభాకాంక్షలు.



ఎటువంటి ఆందోళన చెందకుండా పూర్తి ఏకాగ్రతతో పరీక్షలు రాయండి. ఈ పరీక్షల్లో మీరు విజయం సాధించి తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను' అని సీఎం పేర్కొన్నారు.

# ఘనంగా పోలీస్ అమరవీరుల దినోత్సవం...!

## విశ్రాంతి లేని ఉద్యోగి...పోలీస్...!!

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా....!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

విధి నిర్వహణ లో అసువులు బాసి అమరులైన పోలీస్ లను గుర్తు చేసుకుంటూ సోమవారం రోజు జరిగిన పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్బంగా రఘునాథ్ పల్లి పోలీస్ స్టేషన్ లో జరిగిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ముందుగా జిల్లా కలెక్టర్ పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు . అనంతరం కలెక్టర్, డిసిపి రాజమహేంద్రనాయక్, ఏసీపీ లు, సీఐ, ఎస్. ఐ లు అమరులైన పోలీసులకు ఘన నివాళులు అర్పిపించారు. ఈ సందర్బంగా కలెక్టర్ పోలీసుల సేవలను స్మరించుకున్నారు. ప్రజల రక్షణలో పోలీస్ సేవలు కీలకమని వారి సేవలను జిల్లా కలెక్టర్ కొనియాడారు.ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగ - పబ్బాల్ని కూడా త్యజించి పోలీసులు ప్రజల కోసం పని చేస్తుంటారన్నారు.విధి నిర్వహణ లో అంతర్గత భద్రతను కాపాడే పనిలో ప్రజల కోసం ప్రాణాలని పణంగా పెట్టి... మరణించిన



పోలీస్ వారిని స్మరించుకోవడం మన కర్తవ్యమన్నారు.పోలీసులు లేని సమాజాన్ని ఊహించుకోలేమని.... ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే అన్నారు. పనిగంటలతో పని లేకుండా....అన్ని పరిస్థితుల్లో... అన్ని వేళల్లో శాంతి భద్రతలను కాపాడేందుకు పోలీసులు ముందుంటారన్నారు. శాంతిభద్ర తలను అదుపులో పెడుతూ...నేరగాళ్ళను నియంత్రి స్తూ.... ప్రతీ రోజు ఒక చాలెంజ్ తో పోలీస్ యంత్రాంగం పని చేస్తుందన్నారు.ఎన్నికలు జరిగిన సమయంలో... జిల్లా లో ఎలాంటి అవాంచనియ సంఘటనలు జరగకుండా అలాగే అకాల వర్షాల వల్ల ఏర్పడిన ఇబ్బందులను తొలిగించడం లో , జిల్లా లో క్రైమ్ రేట్ తగ్గించడం లో ఇలా ప్రతీ సంఘటన లో ఎంతో బాధ్యతయుతంగా వ్యవహారిస్తున్న జిల్లా లోని ప్రతీ ఒక్క పోలీస్ అధికారికి కలెక్టర్ అభినందనలు తెలిపారు.

## పోలీసు అమరవీరుల ప్రాణ త్యాగాలు చిరస్మరణీయం

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్, అక్షిత బ్యూరో:**

శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణత్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులు ప్రజల గుండెల్లో చిరస్మరణీయం నిలిచిపోతారని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోఅమరవీరుల స్థూపం వద్ద పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని (ఫ్లాగ్ డే)ను ఘనంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత ఏడాది నుండి ఇప్పటి వరకు దేశంలో విధినిర్వహణలో మరణించిన 241మంది పోలీస్ అమరవీరుల పేర్లను అదనపు డీసీపీ రవి చదివి వినిపించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గోన్న వరంగల్ పోలీస్ కమిషనర్ తో పాటు వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డా.సత్య శారద , ప్రావీణ్య, కర్నల్ రవికుమార్ రవి,డిసిపిలు షేక్ ,సలీమా రవీందర్ తో పాటు అదనపు ఏ.సి.పిలు, ఏ.సి.పిలు, ఇన్స్పెక్టర్లు, ఆర్. ఐలు పోలీస్ . అమరవీరుల కుటుంబ సభ్యులు, ఇతర పోలీస్ సిబ్బంది పోలీస్ అమరవీరుల స్థూపం వద్ద పుష్పాగుచ్చాలు వుంచి నివాళులు అర్పించిన పిదప, ఆర్.ఐ స్పర్జన్ సారధ్యంలో సాయుధ పోలీసులు 'శోక్ శ్రస్త్ చేసి మరణించిన పోలీసు అమరవీరులకు పోలీసు అధికారులు, సిబ్బంది, అమరవీరుల కుటుంబ సభ్యులు రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల సేవకోసం తమ ప్రాణాలను అర్పించిన పోలీసులు మహనుభావులని, పోలీసు అమరవీరుల చూపిన మార్గదర్శకాన్ని అనుసరిస్తూ, ప్రజల శ్రేయస్సు కోరకు పాటుపడాలని, ప్రజల్లో మంచి పేరు రావాలంటే చిత్తశుద్ధి, నిత్, నీజాయితీతో పనిచేయాల్సి వుంటుందని పోలీసు అమరవీరుల త్యాగాలను మరువలేమని, వారు ఎల్లప్పుడు మన గుండెల్లోనే వుంటారని, వారు మన మధ్య లేనకున్నా మనం వారిని స్మరిస్తునే వుంటామని, అసువులు బాసిన అమరవీరుల కుటుంబాలను కాపాడుకోవల్సిన భాధ్యత మనందరిపై వుందని, వారికి ఎలాంటి సమస్య వున్న వారికి పోలీస్ విభాగం తరుపున పూర్తి సహకారం అందజేయడం:జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి మిషన్ హస్పటల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసులు అధికారులు, సిబ్బంది పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులతో పాటు పోలీసు జాగృతి కళాబృందంసభ్యులు పాల్గోని పోలీసు అమరవీరులకు జోహర్లు అర్పించారు.

## పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ లోని ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన సి సి ఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాన్ని సోమవారం రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా లతో కలసి ప్రారంబించారు.ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, సిసిఐ జనరల్ మేనేజర్ అర్జున్, వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, మార్కెటింగ్, వ్యవసాయ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రత రక్షణలో పోలీసు సేవలు, త్యాగాలు గొప్పవి..తేజష్ నందలాల్ పవార్ , జిల్లా కలక్టర్.

**సూర్యపేట, అక్షిత ప్రతినిధి:**

పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీస్ ఫ్లాగ్ డే అక్టోబర్ 21 పురస్కరించుకుని ఈరోజు సూర్యాపేట జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు పోలీసు అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ తేజష్ నందలాల్ పవార్ , జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ , జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మా నాయక్ , అధనపు ఎస్పీ నాగేశ్వరరావు, ఏఆర్ అధనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, పోలీసు అమరవీరుల కుటుంబ సభ్యులు, డీఎస్పీలు, జిల్లా సీఐ లు, ఆర్ ఐ లు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, పౌరులు, పోలీసు సిబ్బంది పాల్గొని గౌరవ వందనం చేసి పోలీసు అమరవీరులకు నివాళులు ఘటించారు. పోలీస్ పరేడ్ కమాండర్ గా ఆర్ ఐ నరసంహ వ్యవహరించారు, ఈ కార్యక్రమానికి ఎఆర్ అధనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి వాక్యతగా వ్యవహరించారు. ఈ సంవత్సర కాలంలో దేశంలో అమరులైన 214 మంది పోలీసు సిబ్బంది, జవానుల పేర్లను జిల్లా అధనపు ఎస్పీ నాగేశ్వరరావు పేర్లను స్మరిస్తూ గుర్తు చేసినారు. పోలీసు కళాబృందం సభ్యులు అమరవీరుల త్యాగాలను విస్మరిస్తూ సాంస్కృతిక గేయాలను పాడినారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద రెండు నిమిషాలు మౌనం పాటించి, పోలీసు అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని అమరవీరుల స్తూపం వద్ద పూలమాలలు పెట్టి నివాళులు ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజష్ నందలాల్ పవార్ మాట్లాడుతూ శాంతి భద్రత రక్షణ, సమాజంలో శాంతి నెలకొల్పడంలో యూనిఫామ్ ఫోర్స్, పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలు, జవానులు నిత్యం



పనిచేస్తున్నారని ఎండ, వనం చలి, రాత్రి పగలు అనే తేడా లేకుండా సమాజంలో శాంతిభద్రతల, పౌరుల రక్షణకు 24 గంటలు పని చేస్తున్నారు అన్నారు. శాంతి భద్రతలను కాపాడుతూ విధి నిర్వహణలో పోలీసు జవాన్లు అమరులవుతున్నారని అన్నారు. పోలీసు అమరవీరులు చేసిన త్యాగాలు వెలకట్టలేనివని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, వారి త్యాగాలు ఏమిచ్చినా ఏం చేసినా తీర్చలేని, వారి ఆశయ సాధన కోసం పౌరులు పోలీసులు సిబ్బంది అధికారులు పనిచేయాలని అన్నారు, శాంతియుత సమాజ స్థాపనలో అందరూ కలిసి ముందుకు రావాలని అన్నారు. నేటి సమాజంలో ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారంటే పోలీసు అమరవీరుల త్యాగఫలమేనని అన్నారు. మంచి పని చేసినప్పుడు, త్యాగాలు చేసినప్పుడు సరైన గుర్తింపు ఉండదు, ఎక్కడో చిన్న తప్పు జరిగితే వ్యవస్థ మొత్తాన్ని చెడుగా చేస్తుంటారు, ఇలాంటి పరిస్థితుల్లో పోలీసు శాఖ, పోలీసులు మనోధైర్యం కోల్పోకుండా అత్యంత అప్రమత్తంగా పని చేయాలని కలెక్టర్ గారు కోరారు.

## నవంబర్ 3 న సకల ఉద్యోగుల వనసమారాధన విజయవంతం చేయాలి

**-జెఏసి సెక్రటేరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నవంబర్ 3న ఖమ్మం లో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టిజిఇ జెఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం టిఎన్జిఓస్ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల ఉద్యోగుల సమ్మేళనం ప్రధాన్యత వివరించారు. ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక సకల ఉద్యోగుల సమ్మేళనంలో ప్రస్తుతం జరుగుతున్న కుల మత వనబోజనాలకు అతీతంగా కుల మత ఉన్నత కింద స్థాయి ఉద్యోగులనే తారతమ్యం లేకుండా ఐక్యంగా కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. వనబోజనాల కార్యక్రమంతో పాటుగా రాష్ట్ర స్థాయిలో పేరున్న కళాకారులతో సంస్కృతిక కార్యక్రమాలు వివిధ విభాగాల్లో పలురకాల క్రీడా పోటీలు మహిళలు పురుషులకు విడివిడిగా నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల నుండి జెఏసి నాయకులు పాల్గొంటారని చెప్పారు. వివిధ జిల్లాలో పనిచేస్తున్నప్పటికీ పరిసర జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ నివాసాలని ఖమ్మం లో ఏర్పాటు చేసుకున్నందున కార్యక్రమానికి సుమారు 10 నుండి 15 వేల మంది హాజరావుతారని అంచనా వేస్తున్నట్టు వివరించారు. అలాగే




జెఏసిలో భాగస్వామ్యం కలిగిన రాష్ట్ర స్థాయిలో జిల్లా స్థాయిలో ఉన్న ఉద్యోగ సంఘాల నాయకులు భాద్యులు ఈ కార్యక్రమానికి హాజరావుతున్నారని ఆఫీస్ సభార్డినేట్ నుండి గెజిటెడ్ ఉద్యోగాల్లో ఉన్న వారు వారి వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.

**ఇంచార్జీల నియామకం...**

దీన్ని విజయ వంతం చేసేందుకు అన్ని విభాగాలకు ఇంచార్జీలు నియమించిన్నట్టు చెప్పారు. అతిదుల స్వాగతం పార్కింగ్, భోజనాలు అతిధులకు వసతి సంస్కృతిక విభాగం ఏర్పాట్లు అతిదుల సన్మానం వంటి భోజనాల్లో శాఖహారం నాన్ వెజ్ పూజ వంటి 20 రకాల విభాగాలకు ప్రత్యేకంగా ఒక్కోదానికి నలుగురేసి ఇంచార్జీలను నియమించినట్టి అయన వివరించారు.

## ఖమ్మంలో ఘనంగా పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

శాంతి సమాజ స్థాపన కోసం అమరులైన పోలీసుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రగతికి బాటలు వేసిందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.విధి నిర్వహణలో అసువులుబాసినపోలీసులకు జిల్లా పోలీస్ యంత్రాంగం ఘనంగా నివాళులర్పించింది. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సిటీ ఆర్మ్డ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేరడ్ మైదానంలోని అమరవీరుల స్థూపం వద్ద స్మృతి పరేడ్ నిర్వహించారు. పోలీస్ అమర వీరుల స్థూపం వద్ద జిల్లా అధికార యంత్రాంగం పోలీస్ అధికారులు సిబ్బంది అమరు వీరుల కుటుంబీకులు పూలమాలలు ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. తొలుత అమర వీరుల స్మృత్యర్థం సాయుధ బలగాలు పెరేడ్, గార్డ్ ఆఫ్ హానర్ నిర్వహించారు. అనంతరం పోలీసు ఆయుధాలు కిందకు దింపి వందనం చేసి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. గార్డ్ ఆఫ్ హానర్ పెరేడ్ ఇన్చార్జిగా ఆర్ఐ శ్రీశైలం వ్యవహరించారు.దేశవ్యాప్తంగా ఈ ఏడాది విధినిర్వహణలో అసువులు బాసిన 214 మంది అమర వీరుల పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్ చదివి వినిపించారు.పోలీసు అమర వీరులకు నివాళులర్పించేందుకు వచ్చిన వారి కుటుంబీకులు, బంధువులు స్థూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించే సమయంలో.. తమ వారిని స్మరించుకుని కన్నీటి పర్యంతమయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీసు అమరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు.ప్రస్తుత పరిస్థితులలో జిల్లాలో అధికార యంత్రాంగం ప్రశాంతంగా విధులు నిర్వహిస్తున్నరంటే అనాటి పోలీసు త్యాగాల ఫలితంగానే అన్నారు.ప్రధానంగా ప్రభుత్వాలు తీసుకొచ్చే చట్టాలను నిష్పాక్షపతంగా అమలు చేయడంలో పోలీసులు కీలకమైన పాత్ర పోషిస్తారని, ప్రజాస్వామ్య దేశానికి ఇది చాల కీలకమని అన్నారు. ప్రాణాలను పణంగా పెట్టి అమరులైన పోలీసుల జీవితాలను యువ పోలీసులు ఆదర్శంగా తీసుకొని సమాజ సేవలో ముందుండాలన్నారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ సమాజం కోసం భవిష్యత్తు తరాల కోసం



ప్రజా రక్షణ కోసం పోలీసులు అహర్నిశలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తున్నారన్నారు.పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేమని శాంతి భద్రతల కట్టడిలో పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పనిచేస్తుందన్నారు.నిత్యం పోలీసులు చేస్తున్న పోరాటాలు వీరోచిత సాహస చర్యలను మనం చూస్తున్నామని వీరందరూ తమ కుటుంబాన్ని వ్యక్తిగత జీవితాలను త్యాగం చేసి దేశంలోని కోట్లాది మంది ప్రజల కోసం ఉద్యోగ నిర్వహణలో జీవితాలు అంకిత చేశారని అన్నారు.ఆనంతరం పోలీస్ అమరవీరుల కుటుంబీకులతో జిల్లా కలెక్టర్

పోలీస్ కమిషనర్ మాట్లాడారు. ఏదైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకొని రావాలని సూచించారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా అక్టోబర్ 25, 27న సైకిల్ ర్యాలీ 26వ తేదీన రక్తదానం శిభిరం 27వ తేదీన పోలీస్ సిబ్బందికి వ్యాసరచన పోటీలు 28 వ తేదీన విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు మరియు అవగాహన కార్యక్రమాలు, 29 వ తేదీన ఆన్లైన్ ఓపెన్ హౌస్, నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అడిషనల్ డీసీపీ (ఆడ్మీన్) నరేష్ కుమార్ అడిషనల్ డీసీపీ (లా%డ%ఆర్డర్) ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీ విజబాబు, ఏసీపీలు వేంకటేశ్ రమణమూర్తి తిరుపతి రెడ్డి రహెమాన్ రఘు సాంబరాజు రవి మల్లయ్య నర్సయ్య ఆర్ ఐలు కామరాజు శ్రీశైలం సురేష్ అప్పలనాయుడు సిఐలు ఉదయ్ కుమార్ బాలకృష్ణ రమేష్ భానుప్రకాశ్ సాగర్ రాజు తిరుపతి కిరణ్ కుమార్ రాజిరెడ్డి రామకృష్ణ సతీష్ మోహన్ బాబు హనుక్ స్వామి పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి......

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

విద్యుత్ షాక్ తో పాడి గేదె మృతి చెందిన సంఘటన సోమవారం రామకృష్ణాపురం గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి మండలంలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన బండ కృష్ణ వ్యవసాయ బావి వద్ద తన పాడి గేదె గడ్డి మేస్తోంది ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న ట్రాన్స్ఫార్మర్ కు తాకడంతో దిశా గురై అక్కడికక్కడే మృతి చెందింది. పాడి గేయం మృతి చెందడం వల్ల 80 వేల రూపాయల నష్టం వాటిలిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.



## కల్లుగీత కార్మిక సంఘం 67 వ వార్షికోత్సవం



**కొమురవెల్లి అక్టోబర్ 21 అక్షిత న్యూస్:**

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని సోమవారం రోజున శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద కొమురవెల్లి గౌడ సంఘం నూతన కమిటీ ఆధ్వర్యంలో కేజికేఎస్ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా కెజికెఎస్ మండల అధ్యక్షుడు రాళ్లపల్లి రాజు గౌడ్ యూత్ అధ్యక్షులు నరేష్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని. కళ్ళు గీత కార్మిక సంఘం అంటేనే గౌండ్ల పట్ల ముందుండి పోరాడే సంఘమని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా గౌడ కులస్తులు తాటి చెట్లు ఎక్కుతూ గీతా వృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు ఎంతోమంది కాలుజారి కింద పడుతూ వారి కుటుంబాలకు పెద్దదిక్కు కోల్పోతున్నారు అలాంటి వారికి కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మూకులు అందజేయాలని అన్నారు రాష్ట్రంలో ఇతర కులాలవారీగా ప్రభుత్వం ఏదో ఒక రకంగా సబ్సిడీ అందిస్తుంది అలాగే మా గౌడ కులానికి కూడా సబ్సిడీ ఇవ్వాలని అన్నారు అన్ని కులాలల వారీగా పరిగణిస్తే అతి ప్రమాదమైన వృత్తి ఏదైనా ఉంది అంటే అది గీత వృత్తి అని అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దొడ్ల విష్ణుమూర్తి. ప్రధాన కార్యదర్శి శివలింగ రమేష్. ఉపాధ్యక్షులు ముత్యం పరుశరాములు. కోశాధికారి బత్తిని శివయ్య. సలహాదారులు బత్తిని నర్సింలు. మరియు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శుభకార్యక్రమాలకు అనువుగా స్టార్ బ్లాంకెట్ హాల్

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

శుభ కార్యక్రమాలకు ఉపయోగంగా స్టార్ బ్లాంకెట్ హాల్ నిర్మాణం చేయడం అభినందనీయమని మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్స్ రోడ్ లో ఏర్పాటుచేసిన స్టార్ బ్లాంకెట్ హాల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. గతంలో పెళ్లిళ్లకు మాత్రమే ఫంక్షన్ హాలు ఉపయోగించేవారని, నేడు ప్రతి చిన్న కార్యక్రమం సైతం ఫంక్షన్ హాల్లోని నిర్వహిస్తున్నారని తెలిపారు. సూర్యాపేట ఎంతో అభివృద్ధి చెందుతూ ఉండడంతో ఈ ఫంక్షన్ హాల్ ఎంతో గాను ఉపయోగపడతాయని తెలిపారు. పరిశుభ్రత పాటిస్తూ కస్టమర్ల మన్ననలు పొందుతూ దినదినాభివృద్ధిగా వ్యాపారం అభివృద్ధి చెందాలని తెలిపారు. బాంకెట్ హాల్ పేరుకు తగ్గట్టుగా స్టార్ల అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులుసర్వోత్తమ్ రెడ్డి పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి, చకిలం రాజేశ్వరరావు, కౌన్సిలర్ బైరు శైలేందర్, కుమ్మరి కుంట్ల రాజు, ఆలేటి మాణిక్యం, రావుల రాంబాబు, బ్లాంకెట్ హాల్ యజమాని గౌస్ పాషా తదితరులు పాల్గొన్నారు



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# మహారాష్ట్రలో కీలక సమర సంకేతాలు!



నవంబరు 20వ తేదీన మహారాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల కమిషన్ ప్రకటించడానికి ముందే భారత దేశ ఆర్థిక రాజధాని రాజకీయ మంత్రాంగంతో అట్టుడికిపోతున్నది. బి.జె.పి, ఎన్.డి.ఎ కూటమిని దారుణంగా దెబ్బ తీసిన లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఒకవైపు, తాజాగా జరిగిన హర్యానా ఎన్నికలలో ఊహలకు భిన్నంగా బి.జె.పి పెద్ద విజయం సాధించడం మరోవైపు ఇందుకు కారణమైనాయి. ఇది రాస్తున్న సమయానికి కూడా మహారాష్ట్రలో 'ఇండియా' వేదిక ప్రతిరూపమైన మహా వికాస్ అగాధీ (ఎం.వి.ఎ) సీట్ల సర్దుబాట్లు ఒక కొలిక్కి వచ్చినట్టు కనిపించదు. మూడు ప్రధాన భాగస్వామ్య పార్టీలైన శివసేన (ఉద్ధవ్ వర్గం), ఎన్.సి.పి, కాంగ్రెస్‌లు స్పష్టంగా సర్దుబాటు చేసుకోలేకపోవడం ఒకటైతే మిగిలిన భాగస్వామ్య పార్టీలు వామపక్షాలు ఇతర ప్రాంతీయ పార్టీలను విశ్వాసంలోకి తీసుకోకపోవడం మరో సవాలుగా తయారైంది. నిజానికి కాంగ్రెస్, శివసేనలే పరస్పర విరుద్ధమైన రకరకాల ప్రకటనలతో రచ్చకెక్కడం చూస్తున్నాం. బి.జె.పి, శివసేన (ఏక్‌నాథ్ షిండే వర్గం), ఎన్.సి.పి (అజిత్ పవార్) కూటమి కూడా మల్లగుల్లాలు పడుతున్నది. ఏమైనా రెండు కూటముల నేతలకూ కలసి వెళ్లడం తప్పదని తెలుసు గనక పరిశీలకులు కలిపే చూస్తున్న పరిస్థితి. హర్యానాలో కాంగ్రెస్ అతి అంచనాలతో దెబ్బతిన్న తర్వాత శివసేన కొంచెం బెట్టు పెంచగా అటు మహాయుతిలో బి.జె.పి షరతులు బిగించడం సహజంగానే జరిగింది. ముఖ్యమంత్రి ఎవరో ఎన్నికల తర్వాతనే చెబుతామని ఇరు కూటములు కూడా దాటేస్తున్నా ఎంతో కొంత ఉద్ధవ్ థాకరే, షిండేలే వుంటారన్న సంకేతాలు కూడా వెలువరించడానికి సిద్ధపడుతున్నాయి. ఒంటరిగా పోటీ చేయడం నష్టదాయకమన్న భయమే ఇందుకు దారి తీస్తున్నది కానీ అదే సమయంలో అధికార ప్రతినిధులు, రాష్ట్ర నాయకులు మాత్రం తీవ్ర భాషలోనే వివాదపడుతున్నారు.

## లోక్‌సభ ఫలితాల సంచలనం

లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తర ప్రదేశ్ తర్వాత మహారాష్ట్ర ఫలితాలే 'ఇండియా'కు ఊపునిచ్చాయి. యు.పి లో 2019 ఎన్నికల కన్నా 2024లో 'ఇండియా' వేదికకు 37 స్థానాలు అధికంగా మొత్తం 43 వచ్చాయి. మహారాష్ట్రలోని 48 సీట్లలోనూ 'ఇండియా' భాగస్వాములకు 2019లో కంటే 25 స్థానాలకు పెరిగి మొత్తం 30 స్థానాలు దక్కాయి. వీటి వల్లనే లోక్‌సభ ముఖచిత్రం మారింది. ఈ 25 మాత్రమే గాక కాంగ్రెస్ తిరుగుబాటు అభ్యర్థి ఒకరు నెగ్గారు. బి.జె.పి, ఎన్.డి.ఎ లకు చెందిన ముగ్గురు మంత్రులు, 25 మంది ఎంపీలు ఓడిపోయారు. సీట్లలో ఇంత తేడా వున్నా ఓట్ల శాతం మాత్రం పోటాపోటీగానే వుండటం విస్మరించరానిది. 'ఇండియా' ఎం.వి.ఎ పార్టీలకు 44 శాతం ఓట్లు వస్తే ఎన్.డి.ఎ, మహాయుతికి 43.6 శాతం వచ్చాయి. అంటే తేడా కేవలం 0.4 శాతం మాత్రమే! ఎన్నికలకు ముందు ఎం.వి.ఎ చాలా సమస్యలను ఎదుర్కొన్నది. బి.జె.పి ఒత్తిడి కారణంగా కావచ్చు ఎన్నికల సంఘం శివసేన, ఎన్.సి.పి పార్టీల అధికారిక గుర్తులను పోటీ వర్గాలకే కేటాయించింది. ఉద్ధవ్, పవార్ పార్టీలు కొత్త గుర్తులతో పాల్గొన్నాయి. దేశ ఆర్థిక రాజధానిగా వుండటంతో కార్పొరేట్ మద్దతు మాత్రమే గాక మీడియా ప్రచారం కూడా ఎన్.డి.ఎ కే విస్తారంగా లభించింది. అయినా సరే షిండే ప్రభుత్వ అవినీతి, నిరంకుశ పోకడలపై తీవ్ర వ్యతిరేకత, సమస్యల కారణంగానే ప్రజలు ప్రతిపక్ష కూటమిని బలపర్చారు. వాస్తవానికి వందమంది సేన, ఎన్.సి.పి సభ్యులు షిండేను బలపర్చడం వెనక కేంద్రంలోని మోడీ ప్రభుత్వ ఒత్తిళ్లు, బెదిరింపులు, వేధింపులు, కుట్రలు కీలక పాత్ర వహించాయి. మాతృ సంస్థలకు వెన్నుపోటు పొడిచి వీరంతా అటు చేరారనే ఆగ్రహంతో ప్రజలు ఎం.వి.ఎ కు సానుభూతి చూపించారు. ప్రజల నిరసనకు రాజకీయ చక్రధారి శరద్ పవార్, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ థాకరే. కాంగ్రెస్ అధ్యక్షుడు నానా పటోల్ నాయకులుగా ఆదరణ పొందారు. ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా, ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, యు.పి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వంటి బి.జె.పి నేతలు మతపరమైన విభజన కోసం అనేక పథకాలు వేసినా రకరకాల రిజర్వేషన్ల సమస్యలను తీసుకొచ్చినా జీవనోపాధి సమస్యలు, ఆర్థికాంశాలపై కేంద్రీకరించిన ఎం.వి.ఎ వైపే ఓటర్లు మొగ్గు చూపారు. మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా ముస్లిం మైనార్టీలు, ఇతరులు కూడా ఎం.వి.ఎ ను బలపర్చారు. 'వంచిత్ బహుజన్ అగాధీ' (వి.బి.ఎ), మజ్లిస్ వంటి పార్టీల విచ్ఛిన్నకర పాత్రను కూడా తోసిపుచ్చారు. మహారాష్ట్రకు సంబంధించిన పరిశ్రమలు, ప్రాజెక్టులు గుజరాత్‌కు తరలించే ధోరణి కూడా విముఖతకు కారణమైంది. బడా మీడియా బి.జె.పి తరపునే పనిచేసినా ప్రజాసంఘాలు, మీడియా వేదికలు వినూత్న నినాదాలతో పట్టుదలగా పోరాడటం మరింత దోహదం చేసింది. రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనే స్ఫూర్తి ప్రతిబింబించింది.

## హర్యానా అనంతరం

ఈ నేపథ్యంలో ఎం.వి.ఎ పార్టీలు మరింత అప్రమత్తంగా, ఐకమత్యంగా వ్యవహరించితేనే లోక్‌సభ ఫలితాల ప్రభావాన్ని కొనసాగించడం శాసనసభలో విజయం సాధించడం అవసరమనే భావన అందరిలోనూ వ్యక్తమైంది. హర్యానా ఫలితాల తర్వాత కాంగ్రెస్ అక్కడ అనుసరించిన వైఖరిపై భాగస్వామ్య పార్టీల నుంచి వచ్చిన విమర్శల ప్రభావం మహారాష్ట్ర పైనే ఎక్కువగా పడింది. నిజానికి ఈ రెండు రాష్ట్రాల ఎన్నికలు ఒకసారి జరపడానికి బి.జె.పి జంకింది గనకే నవంబర్‌కు వాయిదా పడ్డాయి.

# దుండిగల్ లో మూడేళ్ల చిన్నారిపై కారు డ్రైవర్ అఘాయిత్యం..

నిందితుడి పై ఫోక్సో కేస్ నమోదు జైలుకు తరలింపు..

బౌరంపేట కౌన్సిలర్ భర్త కరు డ్రైవరే అఘాయిత్యానికి పాల్పడ్డాడు..

మేడ్చల్, అక్టోబర్ 21 అక్షిత బ్యూరో :



దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం సంఘటన జరిగింది. దుండిగల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రెండు రోజుల క్రితం. మూడు సంవత్సరాల చిన్నారిపై కారు డ్రైవర్ అగాయిత్యం చేయడంతో చిన్నారి అపస్మార్క స్థితిలో ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. చిన్నారి కి ఫిట్స్ వచ్చిందని కొందరు, అఘుత్యం జరిగిందని మరికొందరు ఆరోపణలు చేశారు. చిన్నారి ఒంటిపై గాయాలు ఉండటంతో కుటుంబ సభ్యులు,బంధువులు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు నిందితుడి ని అదుపులోకి తీసుకున్న దుండిగల్ పోలీసులు నిన్న రాత్రి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి, వైద్యుల సహాయంతో విచారణ చేపట్టారు. బౌరంపేటలో లో ఒక కౌన్సిలర్ భర్త కు చెందిన కారు డ్రైవరే ఈ అఘాయిత్యానికి పాల్పడడం కోసం మెరుపు. నిందితుడుపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసిన దుండిగల్ పోలీసులు సోమవారం రిమాండ్ తరలించామని తెలిపారు..

## కారు చోరి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నండిపాడులో ఇంటి ముందు పార్క్ చేసిన మారుతీ స్విఫ్ట్ డిజైర్ కారు సోమవారం చోరికి గురైందని కారు యజమాని బి.రామాంజనేయులు రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. మిర్యాలగూడ హెచ్డిఎఫ్సి లో స్టాఫ్ సపోర్ట్ విధులు నిర్వర్తిస్తున్న ఆయన కారుపై కవర్ కప్పి బ్యాంకుకు వెళ్లారు. ఆయన భార్య ఉదయం 11: 30గంటలకు లేదని చెప్పడంతో వెతికినా అనంతరం ఫిర్యాదు చేసినట్టు తెలిపారు.



# గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు అన్యాయం

సుప్రీంకోర్టు కేసును తిరస్కరించలేదు

దీనిపై న్యాయ పోరాటం ఉధృతం చేస్తాం

బండి, రేవంత్ ఇద్దరూ దోస్తులే

విద్యుత్ ఛార్జీలు పెంచితే ఊరుకోం

మీడియా సమావేశంలో కెటిఆర్ విమర్శలు

హైదరాబాద్,

గ్రూప్-1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. జీవో 29, జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్-1 అభ్యర్థుల తరపున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్.. పది మంది గ్రూప్-1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ పిటిషన్ తరపున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు. ఇవాళ పరీక్ష ఉంది కాబట్టి.. ఈ సమయంలో ఆపడం కరెక్ట్ కాదు. గ్రూప్-1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో జీవో 55 తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చాం. జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్పీ, దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు వైఖరి వల్ల గందరగోళాల మధ్య పరీక్ష నిర్వహించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 63 పోస్టులకు 30 వేల మంది పోటీ పడుతున్నారు. వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది.. తెగేదాకా ఆగండి అంటే కూడా కనికరించలేదు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదంటే మేం ఎక్కడ చావాలి అని అడిగారు. పరీక్షలు ఎలా రాయాలని అడిగారు. కొంచెం వాయిదా వేయండని అడిగారు. ధర్నాలు, దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బలహీన వర్గాలను అణిచివేస్తోంది. జీవో 55కి తూట్లు పొడిచింది. తెలంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తోంది. హైకోర్టులో కూడా గ్రూప్-1 అభ్యర్థుల తరపున కొట్లాడుతాం. టాప్ లాయర్‌ను తీసుకొస్తామని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే నిరుద్యోగులు. ఇప్పుడేమో వారిని జీవో 29 తీసుకొచ్చి మోసం చేస్తున్నారు. జీవో 46కు సంబంధించిన పిల్లల కోసం కూడా సుప్రీంకోర్టులో కొట్లాడుతాం. గ్రూప్-4లో బ్యాక్ లాగ్ పోస్టులు కానివ్వొద్దని కోరుతున్నారు. ఇకపోతే సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌లు రహస్య మిత్రులని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన ఆరోపణలు చేశారు. రేవంత్ కుర్చీ పోతుంటే బండి సంజయ్‌కు అంత బాధ ఎందుకని ప్రశ్నించారు. బండి సంజయ్ కామెంట్లపై స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నేతలవి రహస్య ఒప్పందాలని.. ఖచ్చితంగా బయటకు వస్తాయని కేటీఆర్ అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి వార్షికోత్సవం జరుపుకోవాలని ఎద్దేవా చేశారు. ముత్యాలమ్మ గుడిపై దాడిని తాను ఖండిస్తే తప్పేంటి అని ప్రశ్నించారు. తాను ట్వీట్ చేసినందుకు సైబర్ క్రైమ్ అధికారులు లేఖ పంపారని అన్నారు. రేవంత్‌రెడ్డి లాంటి దగుల్బాజీ ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేరని విమర్శించారు. ఉద్యోగాల కల్పనపై సీఎం రేవంత్ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మూసీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ కంటే జర్నలిస్టులే ఎక్కువ ప్రశ్నించాలని కేటీఆర్ అన్నారు. రేవంత్ ప్రభుత్వం లక్షన్నర కోట్లు మూసీలో పోద్దామంటే చూస్తూ ఊరుకుందామా? అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అసంబద్ధమైన నిర్ణయాలు తీసుకోవడం రాష్ట్ర పురోగతికి గొడ్డలి పెట్టు అని విమర్శించారు. విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదనలు వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఫిక్స్‌డ్ చార్జీలను రూ.10నుంచి రూ.50కు పెంచాలని ప్రభుత్వం భావిస్తోందని అన్నారు. ఇప్పటికే కరెంటు కోతలతో రాష్ట్ర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'రేవంత్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో పరిశ్రమలు తెలంగాణ నుంచి తరలిపోతున్నాయి. విద్యుత్ చార్జీలు పెంచి రూ. 18వేల 500కోట్ల రూపాయల అదనపు భారాన్ని ప్రజలపై ప్రభుత్వం మోపనుంది. చార్జీల పెంపునకు 9ప్రతిపాదనలను కాంగ్రెస్ ప్రభుత్వం విరమమించుకోవాలి. ఇళ్లల్లో వాడుకునే కరెంట్‌కు 300యూనిట్లు దాటితే 10రూపాయలు ఉన్న పిక్స్‌డ్ చార్జిను 50రూపాయలు పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది. పరిశ్రమల అన్నిటినీ ఒకటే కేటగిరి కిందకు తీసుకురావాలనుకోవటం దుర్మార్గం. కాంగ్రెస్ చేతకానితనంతో ఫాక్స్‌కాన్ పరిశ్రమ తెలంగాణ నుంచి తరలిపోయింది. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్యుత్‌లో తెలంగాణ నంబర్ వన్‌గా ఉండేది. ఈనెల 23న ఈఆర్సీ నిర్వహిస్తోన్న పబ్లిక్ హియరింగ్‌కు బీఆర్ఎస్ బృందం హాజరవుతోందని అన్నారు.




# రైతులు దళారి వ్యవస్థను నమ్ముకోవద్దు

ప్రజా ప్రభుత్వాన్ని నమ్ముకోండి

సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించిన కుంభం శ్రీనివాస్ రెడ్డి





మునుగోడు, అక్షిత ప్రతినిధి:

రైతులు మధ్య దళారీ వ్యవస్థను నమ్ముకోవద్దు ప్రజా పాలనను నమ్ముకొని రైతులు సీసీఐ కేంద్రాలకే పంటను అమ్ముకోవాలని మునుగోడు మండల కేంద్రంలోని కార్తికేయ కాటన్ మిల్లు లో సంబంధిత శాఖ అధికారులతో కలిసి సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, మాజీ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ జాజుల అంజయ్య గౌడ్, మునుగోడు సహకార సంఘం సభ్యులు జిట్టగోని యాదయ్య ముదిరాజ్ ,వ్యవసాయ శాఖ అధికారులు మాధగోని నరసింహ, మాజీ సర్పంచులు మిర్యాల వెంకటేశ్వర్లు, జాల వెంకటేశ్వర్లు, సాగర్ల లింగస్వామి, బొల్లం వెంకన్న,రైతులు కార్తికేయ కాటన్ ఇండస్ట్రీ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ చైర్మన్ కు ఘన సన్మానం...!

కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ని కలిసిన మట్టి బాలరాజ్...!!

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్గా శివరాజ్ యాదవ్ ప్రమాణస్వీకారం చేయడంతో వారిని శాలువతో తుమ్మడపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్త ను గుర్తించి ఇంతటి పదవిని ఇచ్చిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా తమ్మడపల్లికాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,దాసరి శ్రీనివాసరెడ్డి, జ్యోతి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ మట్టి బాలరాజు,యూత్ అధ్యక్షుడుదొమ్మ ట చందు, ఉపాధ్యక్షుడు , అబ్బసానీ లక్ష్మణ్, గోలకొండ నాగరాజు, మేకల రమేష్, కుడుడుల విజయ్, సీనియర్ నాయకులు మూల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# దుండిగల్‌లో మున్సిపల్‌కు భారీగా ఆదాయానికి గండి..

## పాలక వర్గం తీర్మాణం లేకుండా ప్రైవేట్ వ్యక్తుల కు కమర్షియల్ షెట్టర్ల కేటాయింపు

## దుండిగల్ గ్రామంలో కళ్ళు కాంపౌండ్ ది అదే తీరు.మున్సిపాలిటీ ఏర్పడ్డా నుండి తీర్మానానికి నోచుకోని వైనం..

## సంబంధం లేనట్లుగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధికారులు.రాజకీయ వత్తిళ్లే కారణమంటూ విమర్శలు వెల్లువ..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి దుండిగల్ గ్రామం లో కళ్ళు కాంపౌండ్ మున్సిపల్ షెట్టర్స్ రూపంలో ఏళ్ల తరబడి ఘురానా దోపిడీకి అడ్డుకట్టంపడడంలేదు,మున్సిపాలిటీ ఆదాయ మార్గాల ను అన్వేషించాల్సిన అధికారులు సబంధంలేనట్లుగా వ్యవహరించడంతోనే ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నట్లు ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి,ఉన్నతాధికారులు చివాట్లు పెడుతున్న మున్సిపల్ అధికారుల తీరు మారడంలేదు అనడానికి దుండిగల్ గ్రామంలో తక్కుదరకు కేటాయించిన కమర్షియల్ షెట్టర్స్,కళ్ళు కాంపౌండే నిదర్శనం ప్రభుత్వ నిధులతో నిర్మించిన 15 షెట్టర్స్,కళ్ళు కాంపౌండ్ పై 15 సంవచ్చారాలుగా ప్రైవేట్ వ్యక్తులు చెలామణి చేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదు,ప్రభుత్వ ఆస్తులను ఇతరులకు అద్దె రూపంలో కేటాయింకాల్సి వస్తే పాలకవర్గం తీర్మానం తప్పని సరి దుండిగల్ గ్రామంలో ఎటువంటి తీర్మానం లేకుండా ప్రైవేట్ వ్యక్తులకు కమర్షియల్ షెట్టర్ల,కళ్ళు కాంపౌండ్ కేటాయించడం పలు విమర్శలకు తావిస్తుంది.

**ప్రభుత్వ ఆస్తులపై గాలికి వదిలేసినట్లేనా.?**







ప్రభుత్వ ఆస్తులపై నియంత్రణ కోల్పోయిన మున్సిపల్ అధికారులు మొద్దు నిద్ర వీడడంలేదు,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ తోపాటు,ఆదాయమార్గాలను అన్వేషించాల్సిన అధికారులు సంబంధంలేనట్లుగా వ్యవహరించడంతోనే ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నట్లు ఆరోపణలు వెల్లువ. కళ్ళు కాంపౌండ్ నిర్మించి ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించింది,ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించే ముందు గ్రామ పంచాయితీ తీర్మానం లేదా అగ్రిమెంట్ పొందుపరిచి ఉండాల్సింది,ఎటువంటి తీర్మానం లేకుండా కేవలం 500 నుండి 800 రూపాయలకు ఒక షెట్లర్ ను అప్పట్లో కేటాయించారు,కాలం మారుతున్న అధికారులు పట్టించుకోలేదు,పంచాయితీ పాలకవర్గం కన్నెత్తి చూడలేదు, ఇప్పటికి అదే అద్దె కొనసాగుతున్న మున్సిపల్ అధికారులు కన్నెత్తి చూడడంలేదు,మున్సిపల్ ఆదాయానికి నెలకు సుమారు లక్ష్య రూపాయలవరకు గండిపడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అద్దె చెల్లించని కళ్ళు కంపౌండ్ నిర్వాహకులు..**

దుండిగల్ గ్రామంలో 15 సంవచ్చారాల క్రితం కళ్ళు కాం పౌండ్ ను ప్రైవేట్ వ్యక్తులకు తక్కువ అద్దెకు కేటాయించారు, సంవచ్చారాల గడుస్తున్నా పాత అద్దె చెల్లించేందుకు సదరు వ్యక్తులు మొగ్గు చూపుతుండడం,నెలకు కేవలం 1500 చెల్లుస్తున్న నిర్వాహకులు 6 నెలలుగా అద్దె బకాయిపడ్డ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడంలేదు,అద్దెకు వెళ్లిన మున్సిపల్ బిల్ కలెక్టర్లపై సదరు వ్యక్తులు తిరగబడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**రాజకీయ వత్తిళ్లే కారణమా..?**

దుండిగల్ గ్రామంలో కమర్షియల్ షెట్టర్స్,కల్లూకంపౌండ్ నెల నెలా అద్దె పెంచకపోవడానికి, రాజకీయ వత్తిళ్లే కారణంగా తెలిస్తుంది,, మున్సిపల్ సిబ్బంది నోటీస్ లు జారీ చేసినా స్పం దంచకపోవడం,తాళం వేసేందుకు వెళితే రాజకీయ నాయకుల నుండి వత్తిళ్ళు వస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి,రెవెన్యూ అధికారిని సునందను వివరణ కోరగా అద్దె చెల్లింపు విషయం మా దృష్టిలో ఉందన్నారు,గత పాల వర్గం నుండి ఇప్పటి వరకు ఒక్కో షెట్లర్ కు 800 రూపాయలు చెల్లిస్తుంది వాస్తవమే అన్నారు,నెల రోజులకృతం జిల్లా అదనపు కలెక్టర్ సందర్శించి 2000 అద్దెగా చేయాలని ఆదేశించారని 2025 ఏప్రిల్ నెల నుండి కొత్త అద్దె అమలు అవుతుందన్నారు..

# రాజకీయ లబ్ధి కోసం ప్రజలను రెచ్చగొడుతున్నారు.

**– ప్రతి నెల ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు**

**– బిఆర్ఎస్ నాయకులకు చిత్తశుద్ధి లేదు**

**– పిసిసి చీఫ్ మహేష్ కుమార్, గౌడ్**

**అక్షిత ప్రతినిధి: ఆర్మూర్,**





ఆర్మూర్,నిజామాబాద్ పట్టణ కేంద్రంలోని బస్వ గార్డెన్స్ లో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించాలని మార్గ నిర్దేశం చేసిన టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్,రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు మాజి మంత్రి వర్యులు,ప్రస్తుత బోధన్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి,నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి,కార్పొరేషన్ ఛైర్మెన్ లు అనిల్,మనాల్ మోహన్ రెడ్డి ,అన్వేష్ రెడ్డి,తహెర్ బిన్ హందన్,,బాల్కొండ ఇంచార్జ్ సునీల్ రెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి క్రిష్ణ రావ్,మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఉమ్మడి జిల్లా పార్టీ శ్రేణులు పని చేయాలని కోరారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి సమిష్టిగా కృషి చేయాలని మంత్రి సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించడంతో పాటు బదిలీల ప్రక్రియను పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఠంచనుగా ఒకటో తారీఖునే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామన్నారు.ఇంత చేస్తున్నా బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.

# అమెజాన్ పేరుతో భారీ మోసం

**– పార్సిల్ విప్పి చూస్తే అట్ట ముక్కలు ప్రత్యక్షం**

**– వెంటనే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు**

**– డెలివరీ బాయ్ నుండి అమౌంట్ రిఫండ్ చేయించిన పోలీసులు**

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



అమెజాన్ పేరుతో భారీగా మోసాలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వివరాల్లోకి వెళ్లితే నల్లగొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన వంశీ కృష్ణ అనే వ్యక్తి అమెజాన్ లో రూ.27500/- రూపాయలు విలువ గల ఇంటర్వ్యూ మైక్ సెట్ లు ఆర్డర్ చేయగా సోమవారం మధ్యాహ్నం ఒకటి గంటల ప్రాంతంలో కొరియర్ బాయ్ ద్వారా అట్టి పార్సిల్ ను రిసీవ్ చేసుకుని అట్టి పార్సిల్ కి సంబందించిన అమౌంట్ ని కొరియర్ బాయ్ తన పర్సనల్ క్యు ఆర్ కోడ్ ద్వారా చెల్లించడం జరిగింది. అనంతరం ఇంటికి వెళ్ళి పార్సిల్ ఓపెన్ చేసి చూడగా అందులో అట్ట ముక్కలు ప్రత్యక్షం అయ్యాయి. వెంటనే తేరుకుని కొరియర్ బాయ్ ను పట్టుకుని మాకు పార్సిల్ అందలేదు వేరే వచ్చింది అని తెలుపగా నాకు సంబందం లేదు మేము డెలివరీ ఇవ్వడం వరకే మా బాధ్యత అని తప్పించుకునే ప్రయత్నం చేశారు. వెంటనే నకిరేకల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ కి ఫోన్ ద్వారా సమాచారం అందించి కంప్లైంట్ చేయడంతో అట్టి పార్సిల్ మరియు డెలివరీ బాయ్ తో సహా పోలీస్ స్టేషన్ కి వెళ్లగా, అక్కడ వివరణ విన్న అనంతరం అట్టి పార్సిల్ ను గమనించడంతో అమెజాన్ పార్సిల్ స్టిక్కర్ లేకుండా మామూలు సీల్ స్టిక్కర్ ను గమనించి, సీఐ వెంటనే డెలివరీ బాయ్ ను మరీ పర్సనల్ నెంబర్ కి అమౌంట్ ఎందుకు కొట్టించావు అని నీలదీయగ డెలివరీ బాయ్ తడపడుతు సమాధానం ఇవ్వడంతో ఇక్కడ మోసం జరిగిందని, అట్టి అమౌంట్ రిటర్న్ చేయాలని, లేకుంటే సైబర్ క్రైమ్ నేరం కింద కేసు నమోదు చేస్తానని తెలుపడంతో తాను వెంటనే రిఫండ్ చేయడంతో బాధితుడు సంతోషం వ్యక్తం చేస్తూ, పిర్యాదు చేసిన గంటలోపే సమస్య పరిష్కారం చేసిన పోలీసులకి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి సైబర్ నేరాలకు పాల్పడిన వారిని ఉపేక్షించేది లేదని, ఫోన్ పే, గూగుల్ పే, ఇతర రకాల మద్యమాల ద్వారా ఎవరైనా డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని, ఎలాంటి క్రైమ్ లు జరగకుండా పోలీసింగ్ వ్యవస్థ ఎంతో పటిష్టంగా అమలు జరుగుతుందని నకిరేకల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్ ఓ సి అందజేత కొలన్ హన్మంత్ రెడ్డి..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 126 డివిజన్ జగద్గిరిగుట్ట లోని అంజయ్య నగర్ కి చెందిన శ్రీనివాస్ మామిడి గత కొన్నిరోజులుగా కుడి చేతికి గాయం అయి సర్జరీ కొరకు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదు అని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 50,000/- ల సీఎం సహాయనిధి నుండి ఎల్వోసీ) ని మంజూరి చేయించి రూ 50,000/- యాభై వేల రూపాయలు సి ఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి మంజూరి పత్రాలను శ్రీనివాస్ మామిడి కు అందజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ రాజశేఖర్ రెడ్డి ఎన్ ఎస్ యు ఐ నాయకులు గోళ్ల జాన్, బాలకృష్ణ, హమ్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కి జన్మదిన శుభాకాంక్షలు..

**తెలియజేసిన ఎమ్మెల్సీ మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి..**

మేడ్చల్, అక్షిత బ్యూరో : కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ జన్మదిన వేడుకలు ఘనంగా. పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తల నడుమ ఘనంగా జరగగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరై ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు..



# రామన్నపేట ప్రాంతాన్ని ఎడారిగా మార్చొద్దు

**నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో నిర్మించ తలపెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు పూర్తి వ్యతిరేకం ప్రజల ఆరోగ్యమే ముద్దు అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వద్దు అంటూ నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణ గేటు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు అనంతరం రామన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా వినతిపత్రం అందజేసి మాట్లాడుతూ ఈ ప్రాంతాన్ని ఎడారిగా మార్చవద్దు పర్యావరణాన్ని కాపాడాలి ప్రజల జీవితాన్ని కాపాడాలి వృత్తిసంఘాలకు ఈ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వల్ల భవిష్యత్తులో హాని ఉందని గౌడ చేనేత వర్తక సంఘాలకు ప్రతి ఒక్కరికి అంబుజా ఫ్యాక్టరీ నిర్మించడం వల్ల అనారోగ్య బారిన పడే అవకాశం ఉన్నది మాయ మాటలు చెప్పి రైతులను వలలో వేసుకుని సుమారుగా 360 ఎకరాల భూమిని సేకరించి ఇనాం భూములు కబ్జా చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని, సుమారుగా ఈ కంపెనీ ఏర్పాటు వల్ల 40 గ్రామాలు ముప్పు ప్రాంతంగా అనారోగ్య బారిన పడుతున్నాయని నీరు వాయు కాలుష్యం ఏర్పడుతుందని. ఇప్పటికైనా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన చేసి ప్రజా జీవితాలే ముఖ్యమని కార్పొరేట్ వ్యవస్థలకు సహకరించవద్దని ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ప్రజా జీవితాలతో చెలగాటం వద్దని సందర్భంగా హెచ్చరించారు ప్రభుత్వం అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఇచ్చిన పర్మిషన్లను. వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో ప్రజా అభిప్రాయం మేరకు ప్రజల ఆరోగ్యరీత్యా ఆందోళన కార్యక్రమాలు భారీ ఎత్తున చేపడతామని సందర్భంగా అన్నారు 23 బుధవారం జరిగే ప్రజా అభిప్రాయ సేకరణను అడ్డుకుంటామని గ్రామ గ్రామం నుండి వేలాదిమందిగా తరలివచ్చి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ వ్యతిరేకంగా నిరసన తెలియజేసి అడ్డుకోవాలని ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు,

# గ్రామ పంచాయతీ భవనం శంకుస్థాపన. కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మాదుగుల పల్లి అక్షిత ప్రతినిధి :

మండల కేంద్రంలో గ్రామపంచాయతీ పరిధిలో భవన నిర్మాణం భూమి పూజ చేసిన స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం కోసం 50 లక్షల ఖర్చు చేసి గ్రామపంచాయతీ భవన నిర్మించడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకరించినందుకు మాడుగుల పల్లి గ్రామ ప్రజలు ఎంతో సంతోషంగా కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజా జడ్పిటిసి పుల్లెంల సైదులు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల వెంకన్న, ఆరూరి నరేష్, మండల మాజీ ఎంపీటీసీలు బట్టు రాధమ్మ మాధవరెడ్డి, దశరథ, మంగ యాదయ్య, చేపూరి సత్యనారాయణ, మునుగోటి యాదగిరి, తోపుచెర్ల శ్రీనివాస్ రెడ్డి,నిరంజన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలి..

## కబ్జాదారుడు పై కేసు నమోదు చెయ్యాలని ప్రజావాణిలో ఫిర్యాదు పత్రం అందజేసిన బిజెపి నేత ఆకుల సతీష్..

**మేడ్చల్,అక్టోబర్.21 అక్షిత బ్యూరో :**

దుండిగల్ గండి మైసమ్మ మండల పరిధిలో దుండిగల్ నందు పలు సర్వేనెంబర్ 323,453,454 నందు అసైన్డ్/లావణ్య పట్టా 9 ఎకరాల ప్రభుత్వ భూమి బిఆర్ఎస్ లో ఉన్నప్పుడు ఆక్రమణ, అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం ఆగస్టులో చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం, జాతీయ పార్టీ ప్రజా ప్రతినిధి అనుంగా అనుచరుడు కాబట్టి అతని సహకారంతో రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోకుండాఒత్తిడి, తక్షణమే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని కబ్జాదారుడుపై కేసు నమోదు చేయాలని ప్రజావాణిలో మళ్లీ ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ దుండిగల్ గ్రామంలో సర్వేనెంబర్ 323 %ఎ.అశీ%:15-13/2 సర్వేనెంబర్ 453.%ఎ.అశీ%:15-23/1 నందు 10 ఎకరాల అసైన్డ్ లావణ్య పట్టా భూములు ఎన్ఓసి లేకుండానే స్థానికంగా వ్యవసాయం చేసుకుంటున్న రైతులకి మోసం చేసి దాదాపు 100 కోట్ల విలువైన స్థలంలో రెండు ఫామ్ హౌస్ ల నిర్మించుకొని కిరాయికి ఇచ్చుకుంటూ దర్జాగా అనుభవిస్తున్న ఒక జాతీయ పార్టీ నాయకుడు , ఎన్ఓసి లేకున్నా అమ్మకం కొనుగోలు ఏ విధంగా జరుగుతాయి అంతేకాకుండా ఎన్ఓసి ల్యాండ్ కన్వర్షన్ లేకుండానే గెస్ట్ హౌస్ లో నిర్మాణం మరియు ప్రభుత్వ భూమి కిరాయికి ఇచ్చుకోవడం మరియు ప్రభుత్వ భూమిలో అనుమతులు నిర్మాణానికి హౌస్ నెంబర్ కేటాయించిన స్థానిక సంస్థలు. ఈ విధంగా ఈ నాయకుడు గతంలో టిఆర్ఎస్ లో ఉండగా దాదాపు 10 ఎకరాల ప్రభుత్వ భూమి రైతులను బెదిరించి ఆక్రమించుకొని, అక్రమ నిర్మాణం, వ్యాపారం చేయడం, గెస్ట్ హౌస్ నిర్మాణం పై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమి కబ్జాదారుడుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని12 ఆగస్టు2024 ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు దుండిగల్ రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోకపోవడానికి కారణం ఒక జాతీయ పార్టీ ప్రజా ప్రతినిధి వత్తాసు పలుకుతూ, అధికారులు చర్యలు



తీసుకోకుండా ఒత్తిడి తెస్తూ కబ్జాదారులకి మద్దతు పలుకుతున్న వైఖరిపై మరొకసారి పది ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణ, అక్రమ గెస్ట్ హౌస్ నిర్మాణం, అక్రమ మార్గంలో ఇంటి నెంబర్ పొందడం తదితరులంశాలపై విచారణ జరిపి, ప్రభుత్వ భూములలో గెస్ట్ హౌస్ తక్షణమే కూల్చివేసి%ఊ% ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని బోర్డు పెట్టాలని మరియు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అనుమతులు లేకుండా నిర్మాణం చేసిన కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఈరోజు ప్రజావాణిలో మరొకసారి పిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అరుణ్ రావు అమలేశ్వరి, చందు, కుమార్ గౌడ్ ఈశ్వర్ రెడ్డి, అశోక్, ప్రేమ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ప్రీ ఇండిపెండెన్స్ స్టోరీగా ఫౌజీ

ప్రభాస్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందనున్న చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ పరిశీలిస్తున్నారు. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా నటిస్తున్నాడు. అందుకే ఈ టైటిల్ పెడితే బాగుంటుందని చిత్రబృందం భావిస్తోందట. ప్రస్తుతానికి ఇదే ఈ సినిమా వర్కింగ్ టైటిల్. దీనికంటే మంచి టైటిల్ ఆలోచన వస్తే.. దాన్నే ఫిక్స్ చేస్తారట. లేదా 'ఫౌజీ' టైటిల్‌నే ఖరారు చేస్తారట. 1947 కంటే ముందు సాగే కథ ఇది. ప్రభాస్ బ్రిటీష్ సైన్యంలో ఓ సోల్జర్‌గా కనిపించనున్నాడు. అయితే ఇప్పటికే వరుసగా మూడు, నాలుగు సినిమాల షూటింగ్స్ తో ప్రభాస్ బిజీబిజీగా గడుపుతున్నారు. మరోవైపు ఫౌజి సినిమా షూటింగ్ కూడా ప్రారంభమవడంతో ఈ సినిమా నుంచి ఓ అప్డేట్ అందింది. ప్రభాస్ బర్త్ డే సందర్భంగా ఆ ట్రీట్ రివీల్ చేయబోతున్నారు. ప్రస్తుతం ప్రభాస్ 'రాజా సాబ్', 'ఫౌజి', 'సలార్ 2', 'కల్కి 2', 'స్పిరిట్' సినిమాల్లో నటిస్తున్నారు. మొదటగా వచ్చే ఏడాది సమ్మర్‌లో రిలీజ్ కానున్న మారుతీ చిత్రం 'ది రాజా సాబ్' షూటింగ్ లో బిజీబిజీగా గడుపుతున్నాడు. ఈ క్రమంలోనే మొదలుపెట్టిన హను రాఘవపూడి 'ఫౌజి' సినిమా షూటింగ్ కూడా ప్రారంభమైంది. అయితే ప్రస్తుతం ప్రభాస్ డేట్స్ లేకపోవడంతో డైరెక్టర్ మొదటి షెడ్యూల్‌లో ఇతర సీన్స్ చిత్రీకరిస్తున్నారు. అయితే ఈ నెల 23న బర్త్ డే అనంతరం ప్రభాస్ ఫౌజి షూటింగ్‌లోకి ఎంటర్ కానున్నడని సమాచారం. అలాగే 2, 3 వారాలు ఫౌజి సినిమాకే కేటాయించనున్నట్లు తెలుస్తోంది. రోవైపు ప్రభాస్ అభిమానులకు భారీ ట్రీట్ ఇవ్వడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 23న కొత్త సినిమాల అప్‌డేట్‌లతోపాటు ఆయన గత చిత్రాలతో ప్రేక్షకుల్ని అలరించడానికి మేకర్స్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ప్రభాస్ నటించిన అరడజనకు పైగా సినిమాలు రీ రిలీజ్ చేయనున్నారు. మిస్టర్ పర్ఫెక్ట్, మిర్చి, ఛత్రపతి, ఈశ్వర్, రెబల్, సలార్ చిత్రాలు రిలీజ్ కానున్నాయి.






## రజనీ సార్ సూచనను పట్టించుకోలే..

### మనసులో మాట బయటపెట్టిన రాహుల్ సిప్లిగంజ్

'నాటునాటు'తో ఆస్కార్ స్టేజ్‌పై ప్రదర్శన ఇచ్చి.. ఎంతోమంది అభిమానాన్ని చొరగొన్న తెలుగు గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ తాజాగా ఆయన ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. అందులో పలు విశేషాలు పంచుకున్నారు. ముఖ్యంగా రజనీకాంత్‌తో దిగిన ఓ ఫొటో వైరల్‌గా మారడంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జీవితంలో తాను చేసిన తప్పు అదేనని.. అందుకు ఎంతో బాధపడుతున్నానని ెప్పారు. 'రంగమార్తాండ' సినిమా షూట్ వల్ల ప్రకాశ్‌రాజ్, రమ్యకృష్ణతో నాకు అనుబంధం ఏర్పడింది. ఆ సినిమా షూట్‌లో ఉన్నప్పుడు.. నేను రజనీకాంత్‌కు వీరాభిమానిని అని ప్రకాశ్‌రాజ్‌కు తెలిసింది.



## కాస్ట్ కౌచింగ్ అంతా దుష్ప్రచారమే

అచ్చ తెలుగమ్మాయి హీరోయిన్ అనన్య నాగళ్ల త్వరలో పొట్టేల్ అనే రూరల్ పిరియాడిక్ డ్రామా సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. దీపావళికి ఈ మూవీ రిలీజ్ కానున్న నేపథ్యంలో తాజాగా ఈ చిత్ర యూనిట్ ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా కాస్టింగ్ కౌచ్ పై షాకింగ్ ప్రశ్నలు వేయగా నటి అనన్య కూడా అదే రేంజ్‌లో జవాబు ఇచ్చి ఔరా అనిపించింది. తెలుగు అమ్మాయిలు ఇండస్ట్రీలోకి రావాలంటే భయపడతారు.. అవకాశాలు ఇవ్వాలంటే కమిట్మెంట్ అడుగుతారని టాక్ ఉంది కదా మీకు లఇలాంటి అనుభవం ఎదురైందా అని ఓ మహిళా విలేకరి అనన్య కు ప్రశ్న వేసింది. దానికి ఆమె మీరు తెలుసుకోకుండా వంద శాతం ఉంటుందని ఎలా అడుగుతున్నారని జవాబిచ్చింది. మీరు చేసే అగ్రిమెంట్ట్‌లో కూడా ఉంటుందట కదా, మా ఫ్రెండ్సే చెప్పారు అని మరో క్వశ్చన్ వేయగా ఈ వందశాతం తప్పు అని ఆనన్య సమాధానమిచ్చింది. అవకాశం రావడం కంటే ముందే కమిట్మెంట్ అనేది టాలీవుడ్‌లో లేదని, ఎక్కడైనా పాజిటివ్, నెగెటివ్ అనేది సమానంగా ఉంటాయని మీరు ఎక్స్ పీరియన్స్ చేయకుండా అలా ఎలా అడుగుతున్నారంటూ అనన్య ఆన్సర్ ఇచ్చింది. అంతేగాక నటిగా నేను చెబుతున్నా క్యాస్టింగ్ కౌచ్ పరిస్థితులైతే ఇండస్ట్రీలో లేవని తెలిపారు. నేను ఆ ఫీల్డ్ లోనే ఉన్నా. మీరు అనుకున్నది ఇక్కడ లేదని అనన్య గట్టిగా బదులిచ్చింది. అక్కడ అనన్య సమాధానాలు విన్న చాలామంది అనన్య ధైర్యాన్ని, బయ పడకుంగా చెప్పిన విధానాన్ని చాలామంది మెచ్చుకోవడమే కాక చప్పట్లతో ప్రశంసించారు.



## అమరన్ మూవీలో శికార్తికేయన్, సాయపల్లవి జంట

శివ కార్తికేయన్, సాయిపల్లవి జంటగా నటించిన చిత్రం 'అమరన్' రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో శివ కార్తికేయన్ ఆర్మీ అధికారి మేజర్ ముకుంద్ వరదరాజన్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా చెన్నై వేదికగా దీని ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు హాజరై సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సాయిపల్లవిని శివకార్తికేయన్ ప్రశంసించారు.'మేజర్ ముకుంద్ వరదరాజన్ గురించి మొదట వార్తల్లో విన్నా. రాజ్ కుమార్ ఈ కథను వివరించినప్పుడు భావోద్వేగానికి గురయ్యా. ముకుంద్ గొప్ప లీడర్. కశ్మీర్‌లో 100రోజుల పాటు యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించాం. రాత్రిపూట కావడంతో చలి ఎక్కువగా ఉండేది. ఈ చిత్రం క్లైమాక్స్ అందరినీ కంటతడి పెట్టిస్తుంది. ముకుంద్ అందమైన జీవితాన్ని, ఆయన కుటుంబాన్ని అందరూ గౌరవించేలా దీన్ని తీర్చిదిద్దాం. ఈ సినిమా కోసం ఆయన కుటుంబాన్ని సంప్రదించినప్పుడు తమిళ హీరోతోనే తీయాలని వాళ్లు కోరారు.

ముకుంద్‌కు తమిళ పరిశ్రమ అంటే ఎంతో ఇష్టమని చెప్పారు. నేను ఓ టీవీ ఛానల్‌లో వర్క్ చేస్తున్నప్పుడు సాయిపల్లవిని మొదటిసారి కలిశాను. నేను వ్యాఖ్యతగా వ్యవహరించిన ఓ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఇండస్ట్రీలో ఆమె పేరే ఒక బ్రాండ్. 'ప్రేమమ్'లో ఆమె నటన చూసి ఆశ్చర్యపోయా. ఫోన్ చేసి ప్రశంసించా. ఆమె వెంటనే 'థ్యాంక్యూ అన్నా' అని చెప్పింది. నన్ను అన్నా అని పిలిచినందుకు అప్పుడు చాలా ఫీలయ్యాను. ఆమె గొప్ప నటి' అని అన్నారు. 'ఈ సినిమా దేశమంతా గర్వపడుతుంది. ఇటీవల కమల్‌హాసన్ ఈ చిత్రం చూసి భావోద్వేగానికి గురయ్యారు. టిష్యూలు దగ్గర పెట్టుకొని దీన్ని చూశారు' అని దర్శకుడు లోకేశ్ కనగరాజ్ అన్నారు. మణిరత్నం మాట్లాడుతూ..'ముకుంద్ లాంటి గొప్ప వ్యక్తుల గురించి అందరూ తెలుసుకోవాలి. నేను సాయి పల్లవికి పెద్ద అభిమానిని. భవిష్యత్తులో ఆమెతో కలిసి వర్క్ చేయాలని కోరుకుంటున్నా' అని చెప్పారు.

# జర్నలిస్టుల ఆరోగ్య పథకాన్ని అమలు చేయండి







## మంత్రి దామోదర రాజనరసింహాతో టీయూడబ్ల్యూజే భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గత ఐదేళ్ల నుండి రాష్ట్రంలో జర్నలిస్ట్స్ హెల్త్ స్కీం (జేహెచ్ఎస్) సక్రమంగా అమలుకాక పోవడంతో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే అది అమలయ్యేలా పగడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సి. దామోదర రాజనర్సింహాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) కోరింది. మంగళవారం నాడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ నైతృత్వంలో ప్రతినిధి బృందం బంజారా హిల్స్ లోని ఆరోగ్యశ్రీ కార్యాలయంలో, మంత్రి దామోదర రాజనర్సింహాను, రాష్ట్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్.వి.కర్ణన్ ను కలిసి జర్నలిస్టుల ఆరోగ్య పథకం అమలుపై చర్చింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఈజేహెచ్ఎస్ పథకాన్ని ప్రవేశపెట్టి, హెల్త్ కార్డులు జారీ చేయగా, ఆ పథకం 2019వరకు సక్రమంగా పనిచేసిందని విరాహత్ అలీ తెలిపారు. కారణాలు ఏమిటో తెలియదు కానీ గత ఐదేళ్లుగా వైద్యం కోసం జర్నలిస్టులు కార్పొరేట్ ఆసుపత్రులకెళ్తే హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఐదేళ్ల కాలంలో వివిధ ప్రమాదాలు, కరోనా కాటు, ఆయా వ్యాధులకు గురై రాష్ట్రంలో దాదాపు 300మంది జర్నలిస్టులు అకాలమరణానికి గురైనట్లు ఆయన తెలిపారు. పథకం అమలుకాక పోవడంతో పలువురు జర్నలిస్టులు అప్పులు చేసి చికిత్స పొందుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. వెంటనే ఆరోగ్య పథకాన్ని పునరుద్ధరించి జర్నలిస్టులకు ఆరోగ్య భద్రతా కల్పించాలని మంత్రి దామోదర రాజానరసింహాను కోరారు. మంత్రిని కలిసిన టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందంలో రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్యాణి రాములు, రాష్ట్ర కార్యదర్శులు వరకాల యాదగిరి, కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ ఏ.రాజేష్, హెచ్ యూజే అధ్యక్షుడు శిగా శంకర్ గౌడ్ లు ఉన్నారు.

### త్వరలో ఉన్నత స్థాయి సమావేశం

### -మంత్రి దామోదర రాజనరసింహా

ఆరోగ్య పథకం విషయంలో జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పటిష్టంగా అమలుచేసే విషయంలో త్వరలో శాఖా పరంగా ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించి చర్చిస్తామని టీయూడబ్ల్యూజే ప్రతినిధి బృందానికి మంత్రి దామోదర రాజనరసింహా హామీ ఇచ్చారు. ఈ పథకాన్ని ట్రస్ట్ ద్వారానైనా, థర్డ్ పార్టీ ఏజెన్సీల ద్వారానైనా నిర్వహించేందుకు ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అధికారులతో సమావేశమై, తదుపరి జర్నలిస్టు, ఉద్యోగ సంఘాల బాధ్యులతో సమావేశం నిర్వహిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## అద్వితీయ భరితంగా అభిమాన నాయకుని ఘనంగా జన్మదిన వేడుకలు..



**మేడ్చల్, అక్షిత బ్యూరో : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం**



పేట్ బషీరాబాద్ లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ అభివృద్ధి ప్రదాత, తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలుపొందిన హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు డివిజన్ అధ్యక్షులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు, కార్మిక నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు అభిమానులు జై వివేకన్న నినాదాల మధ్య భారీ కేక్ కటింగ్ పుష్పగుచ్చాలనందిస్తూ శాలువాలు కప్పి అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

## ప్రజావాణిలో 4 ఫిర్యాదులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 4 ఫిర్యాదులు వచ్చాయి. సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మ ఫిర్యాదులు స్వీకరించారు, సంబంధిత శాఖ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ తహసీల్దార్ ఎన్. హరిబాబు, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీడీఓ ఎం. శేషగిరిశర్మ, ఏడిఏ బి. దేవ్ సింగ్, డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ గీతావని, ఆర్ అండ్ బి డిఇఇ బషీర్ బేగ్, నీటిపారుదల ఏఈ అహ్మదుల్లా, అగ్నిమాపక అధికారి యాదగిరి, హార్టికల్చర్ ఆఫీసర్ షేక్ నసీమాలు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్ (బి ఏ ఎస్) విద్యార్థుల పెండింగ్ నిధులను విడుదల చేయాలి

**ప్రజాదర్బార్ లో కలెక్టర్ కు వినతి......లక్ష్మన్ గారి వేణుగోపాల్**

**ప్రధాన కార్యదర్శి తెలంగాణ సోషల్ ఫోరం (టిఎస్)**

సంగారెడ్డి అక్టోబర్ 21 అక్షిత బ్యూరో: తెలంగాణ సోషల్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా విద్యార్థులు బెస్ట్ అవైలబుల్ స్కూల్ (బి ఏ ఎస్)కి సంబంధించి 2023 -2024, 2024-2025 సంవత్సరం నిధులు రాకపోవడంతో విద్యార్థులు, మరియు విద్య సంస్థలు ఇబ్బందులకి గురివుతున్న పరిస్థితి వుంది. ఈ నేపథ్యంలో వెంటనే నిధులను విడుదల చేయాలనీ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతికి ప్రజా దర్బార్ లో తెలంగాణ సోషల్ ఫోరం (టిఎస్ఎఫ్) అధ్యక్షులు లంటు చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మన్ గారి వేణుగోపాల్ , సభ్యులు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వేణుగోపాల్ మాట్లాడుతూ నాలుగు కోట్ల తొంబై లక్షల రూపాయలు ఉన్న పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని.రెసిడెన్సీ హాస్టల్ విద్యార్థుల పరిస్థితి గోరంగా వుందని. కొన్ని విద్య సంస్థలు విద్యార్థుల తల్లీ తండ్రులకి ఫోన్లు చేసి గత సంవత్సరం మరియు ఈ సంవత్సరం ఫీజు మిరే కట్టండి అని ఇబ్బందులకి గురించేస్తున్నా పరిస్థితి నెలకొంది, ఇటు వేల ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రులు కట్టుకోలేని పరిస్థితి ఉంది, నిరుపేద, పెద కుటుంబాలు ఈ స్కీంలో డ్రా ద్వారా సీట్లకి అర్హత పొంది జాయిన్ అయ్యే పరిస్థితి వుంది, కావున తమరు స్పందించి ఇట్టి( బి ఎ ఎస్) కి సంబంధించిన నిధులు మంజూరు అయ్యేవిదంగా చర్యలు తీసుకొవ్వాలని కలెక్టర్ కు విజ్ఞప్తి, చేసామన్నారు. అలాగే నూతనంగా ఏర్పడిన 9 నెలలు అవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే స్పందించి 4 కోట్ల తొంబై లక్షల నిధులు మంజూరు చేయాలని కొరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సోషల్ ఫోరం (టి.ఎస్.ఎఫ్)నాయకులు, భగత్, ఎర్రగొల్లా శేఖర్, రామ్, సుభాష్ పాల్గొన్నారు.



# కోట్ల విలువైన భూ కుంభ కోణం

### ఇద్దరు నేతల మధ్య లొల్లి

### మున్సిపల్ అధికారులు నోటీసులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ప్రముఖుల మధ్య భూ వివాదం చిలికి చిలికి గాలి వానలా మారి 65 సంవత్సరాల క్రితం జరిగిన భూ కుంభకోణం బయట పడింది. మిర్యాలగూడ పట్టణం సాగర్ ప్రధాన రోడ్డుపై సర్వే నంబర్ 992లోని సుమారు 10 గుంటల భూవివాదం పరాకాష్టకు చేరుకోవడంతో అధికార పార్టీలో చేరిన పదవిలో ఉన్న ప్రముఖుడు, మరో ఇద్దరి మధ్య అమ్మకాల విషయంలో వివాదం చెలరేగింది. 35 శాతం భూమిలో ఉన్న వాటా అమ్ముతా రూ.15కోట్లు ఇవ్వాలని, ఇద్దరి చేతిలో ఉన్న 60 శాతం భూమి అమ్మితే రూ.9కోట్లు ఇవ్వాలని పేచీ పెట్టడంతో విసిగి పోయిన ఇద్దరు ప్రముఖుడి కంటే ఇంకా పవర్ ఫుల్ ప్రముఖుడిని ఆశ్రయించడం జరిగింది. దీంతో అంతు చూడాలని పహాని తీయడంతో ప్రముఖులు కొనుగోలు చేసిన భూమి పహానిలో 992 సర్వే నంబర్ లోని 8.38 ఎకరాలు ఆబాది అంటే గ్రామ కంఠంలోనిదని తేలింది. దీంతో మున్సిపల్ అధికారులు ఈ నెల 19న ఆ భూమి కొనుగోలు చేసిన వ్యక్తులకు నోటీసులు అందజేశారు. నోటీసు అందిన వారం రోజులలో సమాధానం ఇవ్వాలని, లేకుంటే స్వాధీనం చేసుకుంటామని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. ఇంత జరగడానికి అధికార పార్టీ నేత హస్తం ఉందని, ఇందుకు రాజకీయ విభేదాలు కూడా కారణమని తెలుస్తుంది. చట్ట సభలో ఉన్న ప్రతినిధిని బాధితులు ఆశ్రయించడం జరిగిందని తెలిసింది. దీంతో మున్సిపల్ అధికారులు రంగంలో దిగినట్టు తెలిసింది. మొత్తం మీద 65 సంవత్సరాల క్రితం ఆ భూమిలో అప్పుడు టౌన్ మునిసిపాలిటీ చైర్మన్ నివాసం ఉండే ఆయన షాపులు నిర్మించి అద్దెలకు ఇచ్చారు. ఆయన మరణించిన అనంతరం ఆ స్థలాన్ని అమ్మేశారు. రెండు చేతులు మారాయి. నేడు వివాదానికి దారి తీసింది.

## బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ని కలిసి ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

ఎర్రవెల్లి లోని వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పుట్టినరోజు సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంభీ పూర్ రాజు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు..

# అమర పోలీసులకు ఘన నివాళి








**సంగారెడ్డి అక్టోబర్ 21 అక్షిత బ్యూరో:**

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా కలెక్టర్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ , ఏ ఎస్పి ,డిఎస్పి,సిఐ,ఎస్ఐ లు అమరులైన పోలీసులకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ మాట్లాడుతూ... 21 అక్టోబర్ 1959 వ సంవత్సరం లో సి.ఆర్.పి.యఫ్ ఎస్.ఐ కరమ్ సింగ్ నాయకత్వంలోని 20 మంది భారత జవాన్లు లడక్ ప్రాంతంలో హాట్ స్ప్రింగ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా చైనా ఆర్మీ మన వారి పై దొంగ దాడి చేసి 10 మందిని హతమార్చిందన్నారు. అప్పటి నుండి దేశ వ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరులను స్మరిస్తూ ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా (పోలీస్ ఫ్లాగ్ డే) గా నిర్వహిస్తున్నం అన్నారు. ఒక్కొక రాష్ట్రంలో ఒక్కొక్క రకమైన సమస్యలు ఉండేవి మన రాష్ట్రంలో నక్సలిజం ప్రభావం ఎక్కువగా ఉండేది, ఆ సమయంలో ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగిందని, పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛతీస్ ఘడ్ మరియు అస్సాం వంటి కొన్ని నక్సల్స్ ప్రభావిత రాష్ట్రాలలోనూ ఎంతో మంది జవాన్లను కోల్పోవడం జరిగింది. జమ్ముకాశ్మీర్ లాంటి రాష్ట్రాలలో పాక్ ప్రేరిపిత ఉగ్రవాదులతో ఎంతో మంది పోలీసులు, ఆర్మీ జవాన్లు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఉగ్ర మూకలను హతమార్చి, తమ తనువులను చాలించారు. ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే మనం ఈ రోజు స్వేచ్ఛగా ఉండగలుగుతున్నాం అన్నారు. ఈ సంవత్సరంలో మన దేశంలో విధినిర్వహణలో (214) మంది వీరమరణం పొందారని, ఇందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు ఒక్కరున్నారని అన్నారు. వీరమరణం పొందిన వారి ప్రాణత్యాగాలను స్మరిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలిపారు.సంగారెడ్డి జిల్లాకు చెందిన నలుగురు వీర జవాన్లు వివిధ సంఘటనలలో నక్సల్స్ మరియు సంఘవిద్రోహ శక్తుల దుశ్చర్యలకు బలి అయ్యారన్నారు. ఇందులో సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన జంగయ్య , సంగారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ కు చెందిన ఎల్లయ్య ,జిన్నారం పోలీస్ స్టేషన్ కు చెందిన సత్యనారాయణ , కంగ్టి పోలీస్ స్టేషన్ కు చెందిన సురేష్ విధి నిర్వహణలో ప్రాణాలర్పించి వీరమరణం పొందారని, వారి ఆత్మకు శాంతి చేకూరలని ఆ భగవంతున్ని ప్రార్ధిస్తున్నానన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ.. పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, ఆనాటి వారి ప్రాణత్యాగల వలననే నేడు మనందరం సుఖ:సంతోషాలతో ఉండగలుగుతున్నాం అన్నారు. ఎలాంటి విపత్కర పరిస్థితిలలోనైనా పోలీసు శాఖ ఎదురు నిలబడి, పోరాడటం జరుగుతుందని, అలాంటి పోలీసుల సేవలు మనందరి మదిలో చిరస్మరణీయం అన్నారు. గడిచిన ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవడంలో పోలీసుల పాత్ర కీలకం అన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనలో జిల్లా పోలీసు శాఖ ముందంజలో ఉందని, పోలీసుల సేవలను కొనియాడారు. అమరులైన పోలీసు కుటుంబాలకు ప్రభుత్వం తరపున అన్నిరకాల సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అన్నారు. పోలీస్ అమరుల కుటుంబాలను ఉద్యేశించి మాట్లాడుతూ.. వారి కుటుంబాల సంక్షేమం, వారికి ఆర్థిక పరమైన ప్రయెజనాలను చేకూరేలా, వారి కుటుంబాలలో మనోధైర్యాన్ని అందించటమే పోలీసు అమరవీరులకు మనం అందించే నిజమైన నివాళి అన్నారు. ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో అదనపు.ఎస్పీ. ఎ.సంజీవ రావ్, సంగారెడ్డి డియస్పి. సత్యయ్య గౌడ్, జహీరాబాద్ డియస్పి రామ్ మోహన్ రెడ్డి, పటాన్ చెర్వు డియస్పి రవీందర్ రెడ్డి, నారాయణఖేడ్ డియస్పి వెంకట్ రెడ్డి, ఎఆర్.డియస్పి. నరేందర్, యస్.బి. ఇన్స్పెక్టర్స్ విజయ్ కృష్ణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, జిల్లా ఇన్స్పెక్టర్స్, ఆర్.ఐ.లు రామరావ్, రాజశేఖర్, పరేడ్ కమాండర్ డానియెల్. సభ్యులు హాజరై నివాళ్లులు అర్పించారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

ఇంటింటికి సీపీఎంతో విస్తృత ప్రచారం




వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 22 అక్టోబర్ 2024
పేజీలు : 8

# మూసీ ప్రక్షాళన ఆగదు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**మాడుగులపల్లి, అక్షిత న్యూస్ :**

ఎవరు అడ్డుపడిన మూసీ నది ప్రక్షాళన ఆగదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.సోమవారం అయన నల్గొండ జిల్లా, మాడుగులపల్లి మండల కేంద్రంలో 20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు నడుం బిగించగా ప్రతిపక్షాలు అనవ సరంగా అడ్డు పడుతున్నాయని అన్నారు. అయినప్పటికీ మూసీ నదిని ప్రక్షాళన చేసి తీరుతామని తెలిపారు. మాడుగులపల్లి మండల కేంద్రంలో కోటి రూపాయలతో తహసిల్దార్, పోలీస్ స్టేషన్, ఎంపిడిఓ కార్యాలయాలను ఒక్కొక్కటి ఒక ఎకరం స్థలములో నిర్మిస్తామని, అధునాతన సౌకర్యాలతో అన్ని హంగులతో ల్యాండ్ స్కేప్, గార్డెన్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు, ఉద్యోగులకు అనుకూలంగా ఉండేలా నిర్మాణం చేపడతామని చెప్పారు. అవసరమైతే మరిన్ని ప్రత్యేక ఫండ్స్ మంజూరు చేయించి పై మూడు కార్యాలయాలను పూర్తి చేస్తామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, 200 యూనిట్ల కన్నా తక్కువ వచ్చేవారికి జీరో విద్యుత్, 500 రూపాయలకు ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, 2 లక్షల లోపు రుణాలు ఉన్న వారికి 18 వేల కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని, డిసెంబర్ 7 లేదా 9న 2 లక్షల కన్నా పైన రుణాలు ఉన్న రైతుల రుణ మాఫీ చేస్తామని చెప్పారు.నాలుగు కోట్ల రూపాయలతో ...మిగతా 2లో

# సమాజంకై ప్రాణ త్యాగం

## పోలీసుల పాత్ర మరువలేనిది

## పోలీస్ ఫ్లాగ్ డేలో మంత్రి కోమటిరెడ్డి

2లో





## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

వార్త 8లో



## ఆర్ ఫౌండేషన్ అధినేత జన్మదినం సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్

వార్త 8లో



## రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

వార్త 8లో

# సమాజంకై ప్రాణ త్యాగం

## పోలీసుల పాత్ర మరువలేనిది

### పోలీస్ ఫ్లాగ్ డేలో మంత్రి కోమటిరెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

సమాజాన్ని శాంతియుతంగా ఉంచడంలో పోలీసుల పాత్ర మరువలేనిదని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఏ స్వార్థం లేకుండా సమాజం కోసం ప్రాణాలర్పించడానికైనా వెనకాడని సేవకుడు పోలీసు అని ఆయన కొనియాడారు. సోమవారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీసు అమర వీరుల సంస్మరణ(పోలీస్ ఫ్లాగ్ డే) దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం, సమాజ సేవ కోసం అమరులైన ప్రతి పోలీసు కుటుంబానికి తన సానుభూతిని తెలియజేశారు. పోలీసులు వారి జీవితాలను పణంగా పెట్టి ప్రజలకు రక్షణ కల్పిస్తారని, పోలీస్ స్టేషన్ అంటే భయపెట్టే కేంద్రం కాదని, బాధలను తీర్చే కేంద్రమని మంత్రి అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ఎందరో పోలీసులు వారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారని ,నల్గొండ జిల్లాలో సుమారు 15 మంది పోలీసులు అమరులైనారని వారి కుటుంబాలకు తాను అండగా ఉంటానని, అమరలైన పోలీసు కుటుంబాలకు సహాయం చేయడం విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించి తగువిధంగా ఆదుకుంటామన్నారు. అంతేకాక కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అమరుల పోలీస్ కుటుంబాలకు ఒక్కొక్కరికి 25 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి ప్రకటించారు.. అంతేకాక వారి పిల్లల ఉన్నత చదువులకు, ఖర్చులకు సైతం అండగా ఉంటానని తెలిపారు .అమరులైన పోలీసుల ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థించారు .సమాజంలో ప్రతి ఒక్కరు పోలీసులను గౌరవించాలని ఆయన పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ దేశ సేవలో ప్రజల రక్షణకై శాంతిబద్రతలు కాపాడడంలో ప్రాణాలర్పించిన పోలీసులను స్మరిస్తూ వారికి నివాళులర్పించి వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. శాంతి,భద్రతలను కాపాడటంలో అతి ముఖ్య పాత్ర పోషించేది పోలీస్ శాఖ అని, పరిపాలనలో పోలీసు వ్యవస్థ వెన్నెముక లాంటిదని అన్నారు. అభివృద్ధి పరిగెత్తాలంటే శాంతిభద్రతలు సవ్యంగా ఉండాలని చెప్పారు. మిర్యాలగూడ







శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు రక్షణ కల్పిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటు ప్రాణాలు కోల్పోతున్న పోలీసులు గొప్పవారని అన్నారు .పోలీస్ వీధి నిర్వహణ కత్తి మీద సాములాంటిదని సమాజం అమరులైన పోలీసుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేదని, వారి సేవలకు అందరూ రుణపడి ఉండాలని అన్నారు. నల్గొండ జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు పోలీస్ శాఖ చేస్తున్న కృషికి తనవంతు సహకారం అందిస్తానన్నారు.జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ విధి నిర్వహణలో దేశవ్యాప్తంగా 214 మంది పోలీస్ లు చనిపోతే, తెలంగాణలో ఒకరు చనిపోయారని తెలిపారు. నల్గొండ జిల్లాలో 1991 నుండి 2024 వరకు 15 మంది పోలీసులు అమరులయ్యారని, ప్రాణాలు తెగించి పోరాడి ప్రాణాలు కాపాడే పోలీసులకు ఈ సందర్బంగా ఆయన వందనం సమర్పించి పోలీస్ అమరవీరులకు నివాళులర్పించారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, అదనపు ఎస్పీ రాములు నాయక్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీఎస్పీలు ,పోలీసు అధికారులు, పోలీసు అధికారుల సంఘం నాయకులు ,ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు ,పోలీసు అమరవీరుల కుటుంబాల సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.విధి నిర్వహణలో అమరులైన 15 మంది పోలీసు కుటుంబ సభ్యులకు ఈ సందర్బంగా మంత్రి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు.



# మూసీ ప్రక్షాళన ఆగదు

(మొదటి పేజీ తరువాయి)

చెరువుపల్లి, తిప్పర్తి రోడ్డును మంజూరు చేయడం జరిగిందని, అదేవిధంగా ఇందుగుల, తిరుమర్తి, మామిడాల, నకిరేకల్ రహదారి పనులు 60 కోట్లతో మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. కురుమర్తి నుండి సూర్యాపేటకు డబుల్ రోడ్డు వేయనున్నామని త్వరలోనే ఈ రోడ్డు మంజూరు చేస్తామని తెలిపారు. మాడుగులపల్లికి 75 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ ఇండ్లన్నింటిని పేదలకు ఇవ్వాలని తెలిపారు. ఏఎమ్ ఆర్ పి కాలువల ద్వారా ఆయకట్టు





చివరి భూములకు సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో తన సొంత నిధులు ఖర్చు చేసి కాలువల్లో పూడిక తీత, ముళ్ళపోదలతోలగింపు, చెట్ల తొలగింపు చేపట్టడం జరిగిందని అన్నారు. నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు చేపట్టిన ఎస్ఎల్బి సి సొరంగం పనులను అనుకున్న సమయంలో పూర్తి చేయడమే తన లక్ష్యమని మంత్రి వెల్లడించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ మాట్లాడారు.నల్గొండ ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీదేవి, డిపిఓ మురళి ,ఆర్ అండ్ బి ఎస్ ఈ సత్యనారాయణ రెడ్డి, డిఈ గణేష్, మండల తహసిల్దార్, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి కాసిం, నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# అందరి సహకారంతో ఇందిరమ్మ రాజ్యం..ఎమ్మెల్యే బిఎల్ఆర్





**వేములపల్లి,అక్షితన్యూస్ :**

మిర్యాలగూడ నియోజవర్గంలో ఇందిరమ్మ రాజ్యతో ఇంటింటా అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు అధికారులు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నిర్వహించిన ప్రజాపా లనలో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తులపై అధికారులతో సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగాఅయనమాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందితేనే నియోజకవర్గం రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని గ్రామాలు అభివృద్ధి చెందాలంటే గ్రామ పంచాయితీ కార్యదర్శులపాత్రకీలకంఅన్నారు.మండలంలో ధాన్యం పండించే రైతులు అధికం సంఖ్యలో ఉన్నందున ధాన్యంకొనుగోలు, రైస్ మిల్లర్లకు తరలించే విషయంలో ఎలాంటి ఇబ్బందులులేకుండా అధికారులు గ్రామాల్లో రైతులకు నిత్యంఅందుబాటులో ఉండాల న్నారు.ధాన్యం రవాణా విషయంలో రైతులకు సమస్యలులేకుండా ప్రమాదాలు జరగకుండా రహదారుల మరమ్మత్తు పనులు చేపట్టాలని రోడ్లు, భవనాలునీటిపారుదలశాఖల అధికారుల కుసూచించారు.అనంతరం ప్రజలలు పార్టీ కార్యకర్తలతో సమావేశం ఏర్పాటుచేసి ఫిర్యాదులు స్వికరించారు. ప్రజలు, రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం మిర్యాలగూడకు రావడానికి ఇబ్బంది ఎఅలాఅలాంటిఇబ్బందికలగకుండాఅధికారులను ప్రజల వద్దకు దగ్గరకి తీసుకొని రావాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిందే ప్రజా పాలన కార్యక్రమన్నారు.నియోజకవర్గంలోని ప్రతీవారం మండల అధికారుల సమక్షంలోకొనసాగుతుందన్నారు.అధికారులు ఫిర్యాదులు తీసుకోడమే కాదు సత్వరమే వాటి పరిష్కారం వేగంగా జరగాలన్నారు. ఇందిరమ్మ రాజ్యం నిర్మాణం జరగాలి అంటే ప్రజాపాలనవిజయవంతమైనిత్యంప్రజలకుఅందుబాటులోఉండాలన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# మామునూరు పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మామునూరు పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. ఇతనికి ఇలా భాగంగా పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులను తోపాటు పెండింగ్ ఫైల్స్, పలు దర్యాప్తులో ఉన్న కేసు వివరాలను పోలీస్ కమిషనర్ ఇన్స్పెక్టర్ రమేష్ ను అడిగి తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది పని తీరు, పోలీస్ స్టేషన్ పరిసరాలను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం నేరాల నియంత్రణకై తీసుకోవాల్సిన చర్లపై పోలీస్ కమిషనర్ సూచనలు చేశారు మామునూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరీక్షలను పరిశీలించిన డీసీఈబి సెక్రటరీ గారే కృష్ణమూర్తి



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే సమ్మేటివ్ అసెస్మెంట్ 1 పరీక్షలు సోమవారం నుండి ప్రారంభమయ్యాయి. పరీక్షల పర్యవేక్షణలో భాగంగా మొదటి రోజు నిర్వహించిన పరీక్షలను మండలంలోని కొండూరు కాంప్లెక్స్ పరిధిలో గల కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమల కేజీబీవీ పాఠశాల మండల ప్రజా తిరుమలాయపల్లి పాఠశాల లలో పరీక్షల తీరును జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి గారే కృష్ణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షల పట్ల భయం లేకుండా ఉపాధ్యాయులు చేసి విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసేటట్టు చూడాలని ముందు రోజు జరగబోయే పరీక్షలకు సన్నద్ధం చేయాలని, పరీక్షలు పూర్తయిన వెంటనే జవాబు పత్రాలను మూల్యాంకనం చేసి మార్కులను ఆన్లైన్లో ఎంటర్ చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొండూరు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు పద్మలత తిరుమలాయపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కవిత ప్రధానోపాధ్యాయులు సతీష్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జోనుగోని రవికి గత కొద్ది రోజుల క్రితం హాస్పిటల్లో కాలుకి ఆపరేషన్ జరిగి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం రోజు బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి బాధితున్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు ఆకుల సురేందర్రావు, రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ గారేనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా పసుపులేటి నాసరయ్య

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడుగా ముదిగొండ మండలానికి చెందిన పసుపులేటి నాసరయ్య నియామకమైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను ఖమ్మం జిల్లాలో టిఆర్ఎస్ 2001లో ఉద్యమంలో పాల్గొని పనిచేసినందుకు కేసిఆర్ నన్ను ఖమ్మం జిల్లా మొట్ట మొదటి అధ్యక్షుడుగా నియమించినారు. తరువాత 2005 లో రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా నియమించినారు. నేను ఖమ్మం జిల్లాలో టిఆర్ఎస్ ప్రభావం లేనప్పుడు ఎంతో కష్టపడి పనిచేసి జిల్లా కమిటిని మండలం కమీటీలను ఏర్పాటు చేసిన ఉద్యమ చరిత్రను చూసి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉధ్యమ కారుల ఫోరం జిల్లా అధ్యక్షులుగా నియమించినారు. నన్ను నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు డా. చీమా శ్రీనివాస్ నూతనంగా రాష్ట్ర ఉద్యమకారలకు ఫోరం స్టీరింగ్ కమిటీ చైర్మన్ డా. కేవి కృష్ణారావు కి తెలంగాణ ఉద్యమాభినందనములు కృతజ్ఞతలు తెలిపారు.నాకిచ్చిన భాధ్యతను జిల్లా ఉధ్యమకారుల ఫోరం కోసం నిస్వార్ధం గా పని చేస్తానని అన్నారు.ఉమ్మడి జిల్లాలో ఉధ్యమకారులను కలుపుకొని జిల్లా కమిటిని మండల కమీటీలను నియోజకవర్గ పార్టమెంట్ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసుకొని అసెంబ్లీ ఎలక్షన్స్ ముందు మా ఉధ్యమకారలకు మానిఫేస్ట్ లో ప్రకటించిన విధంగా ప్రతి ఉధ్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం ఆర్థిక సహాయం పెన్షన్ సంక్షేమ బోర్డు ఉచిత బస్సు సౌకర్యం ఆరోగ్యకార్డు సంక్షేమ పథకములు సాధించుటకు కృషి చేస్తానని అన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల పార్టీ అధ్యక్షుడు ఈదుల కంటి రవీందర్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని బాలు నాయక్ తండాకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జుమ్మీలాల్ అన్న కూతురు మంజుశ్రీ రాజేందర్ ల వివాహంలో సోమవారం నాడు జరగదు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రెంటాల గోవర్ధన్ రెడ్డి, భూక్య సమ్మయ్య, ఐ రెడ్డి ఎల్లారెడ్డి, చిర్ర మల్లయ్య, కిషన్ నాయక్, దేదావత్ రామ, పరమేష్, సురేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి యాదవ భవన్ భూమి పూజలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

యాదాద్రి భువనగిరి జిల్లా లోని యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయ సమీపంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదవ్ , మాజీ పార్లమెంట్ సభ్యులు బడుగు లింగయ్య యాదవ్ మరియు ట్రస్టు మెంబర్స్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించబోయే యాదవ్ భవన్ భూమి పూజ కార్యక్రమానికి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ హాజరయ్యారు. అనంతరం భూమి పూజలో పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..యాదవ భవన్ నిర్మాణానికి భూమి పూజ చేసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నామని బీసీ.ల ఐక్యతను చాటిచెప్పే సంకేతానికి నిదర్శనంగా భవనం సూచిస్తుందని, యాదాద్రి లక్ష్మి నరసింహస్వామి వారి సన్నిధిలో యాదవ భవనాన్ని నిర్మించుకోవడం అదృష్టంగా భావిస్తున్నామని, లక్ష్మి నరసింహ స్వామి వారి ఆశీస్సులు ఎల్లపుడు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ లక్ష్మణ్ యాదవ్, పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్,రాజు యాదవ్ , నరేందర్ యాదవ్ , ఐలేష్ యాదవ్ , యాదాద్రి యాదవ్



భవన్ ట్రస్ట్ ఛైర్మెన్ బద్దుల బాబు రావు యాదవ్ , ప్రకాష్ యాదవ్ , కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ , యాదయ్య యాదవ్ , జై కిషన్ యాదవ్ , రవీందర్ నాథ్ యాదవ్ , మల్లేష్ యాదవ్, దారబోయిన శ్రీనివాస్ యాదవ్ , మనీష్ యాదవ్ , నర్సింగ్ యాదవ్ , యూత్ ప్రెసిడెంట్ గొర్ల ఏశ్వంత్ యాదవ్ , మహేందర్ యాదవ్ , సంతోష్ యాదవ్ , రాజేష్ యాదవ్ , ట్రస్టు మెంబర్లు మరియు యాదవ సోదర-సోదరమణిలు తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

## తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ లెక్చలర్ రాష్ట్ర సమితి అధ్యక్షుడు డాక్టర్ కట్ట శేఖర్

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి:**



మార్చి లో జరిగే "వరంగల్, ఖమ్మం, నల్లగొండ" నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అర్హత గల ఉపాధ్యాయులు తమ ఓటును వెంటనే నమోదు చేసుకోవాలసిందిగా తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ కాలేజ్ లెక్చరర్ సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కట్టా శేఖర్ ఉపాధ్యాయులను కోరారు. ఈ సందర్భంగా స్పందిస్తూ ఆన్ లైన్లో / ఆఫ్ లైన్లో దరఖాస్తు చేసుకొనుటకు 1)దరఖాస్తు ఫామ్. 19.....2)సర్వీస్ సర్టిఫికెట్ పైన ప్రధానోపాధ్యాయులు /ప్రిన్సిపాల్ సంతకం చేసిన కాపీ 3)ఓటరు ఐడి, 4).ఆధార్ కార్డ్, 5)పాస్పోర్ట్ సైజ్ ఫొటో ఉండాలన్నారు. 2019 లో ఉన్న ఓటర్ జాబితా పూర్తిగా రద్దయినందున ప్రతి ఒక్కరూ మళ్ళీ నమోదు చేసుకోవాల్సిందేనని తెలిపారు.నమోదుకు నవంబర్ ఆరవ తేది వరకు గడువు ఉన్నప్పటికిని వెంటనే నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. గత మార్చి నుండి ఉద్యోగవిరమణ పొందిన వారు కూడా తమ ఓటును నమోదు చేసుకోవాలని అన్నారు.

# అజిత్ సీడ్స్ పత్తి పంట క్షేత్ర ప్రదర్శన...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**







జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపూర్ గ్రామంలో రైతు బక్క ఎల్లయ్య సాగుచేసిన అజిత్ సీడ్స్ పత్తి వెరైటీ ఏ సి హెచ్-900అనే నూతన పత్తి రకం పై అజిత్ సీడ్స్ కంపెనీ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం రైతుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జనగామ డిస్ట్రిక్ట్ మేనేజర్ మేనేజర్ జి.రవీందర్ మాట్లాడుతూ అజిత్ సీడ్స్ వారి పత్తి రకం ఏ సి హెచ్-900 ఏపుగా పెరిగి అన్ని రకాల వాతావరణ పరిస్థితులను, చీడపీడలను సమర్థవంతంగా తట్టుకొని,ఒక్కో మొక్కకి 60 నుంచి 90 కాయలు ఉన్నాయని, రైతులు ఇలాంటి అధిక దిగుబడినిచ్చే పత్తి వెరైటీలు ఎన్నుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి బ్యాంకుకు రెండు జాతియ అవార్డులు

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి:**

పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి రెండు జాతియ అవార్డులు బెస్ట్ క్రెడిట్ ఇన్నేటివ్ బెస్ట్ ఎన్ పి ఏ మేనేజ్మెంట్ గెలుపొందినట్లు ఈ అవార్డులను 19 అక్టోబర్ 2024 లక్నోలో జరిగిన జాతీయ కోపరేటివ్ బ్యాంకుల సమావేశంలో నిర్వాహకులు బ్యాంకింగ్ ఫ్రాంటియర్స్ ముంబై వారు అందజేసినట్లు బ్యాంకు చైర్మన్ తడక రమేష్ సిఈఓ సీత శ్రీనివాస్ తెలిపారు. గడిచిన 10 సంవత్సరాలుగా పోచంపల్లి బ్యాంకు వరుసగా వివిధ విభాగాలలో జాతి అవార్డులు గెలుపొందుచున్నట్లు వారు తెలిపారు.ఇందుకు ముఖ్య కారణం ఖాతాదారులు బ్యాంకు పై నమ్మకం కనబరుస్తున్న ఖాతాదారులకు ధన్యవాదాలు తెలిపారు. ఖాతాదారుల నమ్మకాన్ని నింపుటకు వివిధ టెక్నాలజీ సేవలు ఖాతాదారులు అందుబాటులోకి తీసుకువచ్చామని 10 బ్రాంచ్ల ద్వారా సుమారు లక్ష మంది ఖాతాదారులు బ్యాంకింగ్ సేవలుఅందజేస్తున్నట్లు తెలిపారు. అతి త్వరలో తుర్కయంజాల్ ఇబ్రహీంపట్నం, కల్వకుర్తి, ఆమనగల్, పట్టణంలో నూతన బ్రాంచ్ లు ప్రారంభిస్తామని తెలిపారు. రానున్న సంవత్సరంలో మరో నాలుగు కొత్త బ్రాంచులు ఏర్పాటు కోసం ఆర్బిఐ కి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. సెప్టెంబర్ 3 2020 నాటికి బ్యాంక్ వ్యాపారం 360 కోట్లకు చేరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రహ్మణ్యం, నేల హరిశంకర్, సురపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఏల్ల స్వామి, బిట్టు భాస్కర్,మక్తాల నరసింహ, సీనియర్ మేనేజర్ రాచకొండ మధుసూదన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# రైతులకు ప్రధానమంత్రి జన సురక్ష బీమాపై అవగాహన

**చేర్యాల అక్టోబర్ 21 అక్షిత ప్రతినిధి:**

భారత ప్రభుత్వం ఆర్థిక మాత్రిత్వ శాఖ, ఆర్థిక సేవల విభంగ శాఖ ఆదేశమాసారం, గ్రామస్థాయి జన సురక్ష కార్యక్రమం సోమవారం చేర్యాల మండలం ఆకునూరు గ్రామపంచాయతీ వద్ద బ్యాంక్ అధికారులు రైతులకు జన సురక్ష పై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా రైతులతో బ్యాంకు అధికారులు మాట్లాడుతూ పిఎం ఎస్బి వై ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన 20 రూ"లు కట్టి సంవత్సరానికి రెండు లక్షల ప్రమాద బీమా, మరియు పిఎంజె బివై ప్రధానమంత్రి జీవన జ్యోతి భీమ యోజన 426 రూ"లు కట్టి సంవత్సరానికి రెండు లక్షల రూపాయల జీవిత బీమా పొందవచ్చు నని తెలిపారు. పిఎం జె బివై కి 18 నుంచి 50 సంవత్సరాల వారు అర్హులు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు ఖాతా కలిగిన వారు కేవలం 404 రూపాయలు చెల్లించి 30 లక్షల ప్రమాద బీమా చేసుకోవచ్చని తెలిపారు.ఫిషింగ్ కాల్స్ ద్వారా, సేవింగ్ కాల్స్ ద్వారా ఆన్లైన్ ద్వారా జరిగే ఫ్రాడ్ పై అవగాహన కల్పించడం జరిగింది. బ్యాంకు నుండి ఎలాంటి ఓటిపి లు సివివి నంబర్స్ అడగడం జరగదని, కావున మీకు ఎలాంటి ఫోన్ కాల్స్ వచ్చిన వెంటనే 1930 కి కాల్ చేసి తెలపాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు, గ్రామ బ్యాంకు సేవ వారు, మరియు గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి, సంక్షేమ అధ్యయనానికి నల్గొండ చక్కని వేదిక





## కలెక్టర్ నారాయణ రెడ్డి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

అభివృద్ధి, సంక్షేమ పథకాల అధ్యయనానికి నల్గొండ జిల్లా చక్కని వేదిక అని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనం నిమిత్తం డాక్టర్ మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ద్వారా జిల్లాకు కేటాయించబడిన 21 మంది ఆల్ ఇండియా సర్వీసెస్, సెంట్రల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందం సోమవారం జిల్లా కేంద్రానికి వచ్చి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా వివరాలను తెలియజేస్తూ తెలంగాణలోనే నల్గొండ జిల్లా పెద్దదని , 33 మండలాలు, 4 రెవెన్యూ డివిజన్లతో ఏర్పాటైందని, జిల్లాలో వ్యవసాయం ప్రధాన జీవనాధారం అని, జిల్లాలో అన్ని ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతున్నదని, వీటన్నిటిని అధ్యయనం చేసేందుకు మారుమూల గ్రామీణ ప్రాంతాలతో పాటు, మున్సిపల్ పట్టణ ప్రాంతాలు జిల్లాలో ఉన్నందున సెంట్రల్ సివిల్ సర్వీసెస్ ప్రొబేషనరీ అధికారుల బృందానికి ఇది చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. సెంట్రల్ సర్వీసెస్ అధికారుల బృందం అధ్యయనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని ,మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ దిశ, నిర్దేశం ప్రకారం గ్రామాలలో అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు అధ్యయనం చేయవచ్చని తెలిపారు.ముఖ్యంగా ఇక్కడి ప్రజల జీవన విధానం ,సామాజిక ,ఆర్థిక పరిస్థితులు, పాఠశాలలు ,అంగన్వాడీ కేంద్రాలు, ఇతర ప్రభుత్వ సంస్థలు, ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు,రైతు వేదికలు తదితర అన్ని పథకాలను అధ్యయనం చేసే అవకాశాలు ఉన్నాయని, వారం రోజులపాటు నిర్వహించనున్న ఈ అధ్యయనానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ, సహకారాలను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబాలు వ్యవసాయ, ఉద్యాన అంశాలకు సంబంధించిన విషయాలపై వివరించారు.కాగా ఈ అధికారుల బృందంలో ఐ ఏ ఎస్, ఐపీఎస్ ,పోస్టల్ తదితర అధికారులు సైతం ఉన్నారు. వీరు ఈనెల 21 నుండి 24 వరకు జిల్లాలోని పీఏ పల్లి మండలం రంగారెడ్డిగూడెం, చింతపల్లి మండలం జర్పుల తండా, దేవరకొండ మండలం కర్నాటి పల్లి, కొండమల్లేపల్లి మండలం ఇస్లావత్ తాండ గ్రామాలలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనం చేయనున్నారు. 25న సంబంధిత మండలం లోని మేజర్ గ్రామపంచాయతీలో అధ్యయనం చేసిన తర్వాత, 26 ,27 తేదీలలో దేవరకొండ, నాగార్జునసాగర్ మున్సిపాలిటీలలో అధ్యయనం చేయనున్నారు. అనంతరం 28వ తేదీ నల్గొండ జిల్లా కేంద్రంలో మరోసారి జిల్లా కలెక్టర్ ను కలిసి వారి అధ్యయనం అనుభవాలను వివరించనున్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, స్పెషల్ కలెక్టర్ నటరాజ్ ,జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ జి. కోటేశ్వరరావు, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్ తదితరులు ఉన్నారు.

# దిశ సమావేశానికి అధికారులు నివేదికలతో సిద్ధం కావాలి -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -దిశ కమిటీ సమావేశానికి సన్నద్ధతపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేడు జరగనున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశానికి అధికారులు ఖచ్చితమైన నివేదికలతో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో దిశ కమిటీ సమావేశం సన్నద్ధం పై కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు తమ శాఖ కార్యకలాపాలపై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. గత 5 సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు ఖర్చు పెట్టిన నిధులు చెల్లింపులకు సంబంధించి నమోదుచేసిన మొత్తం మిగులు నిధుల వివరాలు చూపాలన్నారు. సంక్షేమం మౌళిక సదుపాయాల కల్పన వ్యవసాయం వ్యవసాయ అనుబంధ రంగాలు విద్య వైద్యం తదితర అంశాల వారిగా కేంద్ర ప్రభుత్వ పథకాల వారిగా నివేదికలు పొందుపర్చాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై పథకాల మార్గదర్శకాలపై శాఖాధికారులు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. శాఖలలో ప్రస్తుతం అమలవుతున్న పథకాలు లక్ష్యం సాధించిన ప్రగతి సమస్యలు ఉంటే వివరాలు సుమర్పించాలన్నారు. కమిటీ అడిగిన ప్రతి ప్రశ్నకు అధికారులు స్పష్టంగా జవాబు ఇవ్వాలన్నారు.తమ తమ శాఖల్లో అమలవుతున్న పథకాలు రాష్ట్ర పథకాల అమలులో కేంద్ర భాగస్వామ్యం అమలవుతున్న కార్యక్రమాలను మరింత మెరుగ్గా లబ్దిదారులకు అందజేయడానికి చేపట్టాల్సిన చర్యలు తెలపాలని కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖలలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపడుతున్న పథకాల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా డిఆర్డీవో సన్యాసయ్య వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిఅర్జీలను వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి :**

ప్రజావాణి లో వచ్చే అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్



లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఇబ్బంది పడకుండా సాధ్యమైనంత త్వరగా ప్రజావాణి సమస్యలను త్వరిగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు తమ మండలంలో కొనుగోలు కేంద్రాలను నిరంతరం ఆకస్మిక తనిఖీ లు చేపట్టాలని కలెక్టర్ సూచించారు.ఆశ కార్యకర్తలు రోజు వారి కార్యక్రమ వివరాలను నమోదు చేసుకొనుటకు ఆశ కార్యకర దినచర్య రికార్డ్ లను కలెక్టర్ ఆశ కార్యకర్తలకు అందజేశారు.నేటి ప్రజావాణిలో భూ సమస్యలకి సంబందించి 37 దరఖాస్తులు,డి ఆర్ డి ఎ 25,పంచాయతీ రాజ్ శాఖ కి సంబంధించి 7 దరఖాస్తులు, జిల్లా సంక్షేమ శాఖ కి సంబందించి 5 దరఖాస్తులు,ఇతర శాఖ లకి సంబందించి 20 దరఖాస్తులు, మొత్తం 94 దరఖాస్తులు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో సి పి ఓ కిషన్, డి పి ఓ నారాయణ రెడ్డి,డి ఎ ఓ శ్రీధర్ రెడ్డి, డి యం హెచ్ ఓ కోటాచలం, డి డబ్ల్యూ ఓ నరసింహ రావు, సంక్షేమ అధికారులు శంకర్,లత, అనసూయ, జగదీశ్వర్ రెడ్డి,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిటీడెంట్ లు పద్మారావు, సాయి గౌడ్,అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ సీనియర్ అసిస్టెంట్ గా కల్లూరి శ్రీనివాస్ గౌడ్

రామన్నపేట అక్షిత ప్రతినిధి

విద్యుత్ శాఖలో భారీగా బదిలీలు జరిగాయి. రామన్నపేట విద్యుత్ రెవిన్యూ ఆఫీస్ లో సీనియర్ అసిస్టెంట్ గా కల్లూరి శ్రీనివాస్ గౌడ్ పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన చౌటుప్పల్ విద్యుత్ రెవిన్యూ ఆఫీస్ లో పనిచేస్తూ తెలంగాణ విద్యుత్ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా ఉన్న ఆయన బదిలీపై రామన్నపేట వచ్చిన సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ కల్లూరి శ్రీనివాస్ గౌడ్ ను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బొబ్బిలి మురళి, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, చౌటుప్పల్ డివిజన్ అధ్యక్షులు జిల్లపల్లి వెంకటేశ్వర్లు, డివిజన్ కార్యదర్శి సిహెచ్ నారాయణ చారి, రవీందర్ ,కార్యవర్గ సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రణాళికాబద్ధంగా ఓటర్ జాబితా సవరణ, స్వీప్ కార్యక్రమాల నిర్వహణ:రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జిల్లాలో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా మాట్లాడారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష దరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 దరఖాస్తులు రాగా పట్టభద్రుల 7 వేల దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయని ,వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 దరఖాస్తులు వస్తే అన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారుఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. వీసీ అనంతరం ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025 కి సంబందించిన పోస్టర్ ని కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ వీసీ లో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, ఆర్డీఓ కొమురయ్య, డి ఆర్ డి ఓ పీడీ వసంత తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అన్యాయం చేసే జీవో 29ను రద్దు చేయాలి

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో బీసీలకు తీవ్ర అన్యాయం

## బీసీ నేత లింగంగౌడ్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**



రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్1 నియామకాలకు సంబంధించి కొత్తగా టీజీపీఎస్సీ తీసుకొచ్చిన జీవో 29 వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఓపెన్ కేటగిరీలో రిజర్వేషన్ వర్గాలకు ఉద్యోగాలు రాకుండా ఈ జీవో తీసుకువచ్చారని, ఈ జీవో 29వల్ల మెరిట్ బీసీ విద్యార్థులు కూడా రిజర్వేషన్ల కోటా కిందకు వెళతారని దీని వల్ల రిజర్వేషన్లు పొందే బీసీలు ఉద్యోగాలు పొందే అవకాశం కోల్పోతారని ఈ జీవో బీసీలకు ఉరితాడుగా మారుతుందన్నారు.బిజెపి తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ వల్ల కూడా బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ ఎక్కువ మార్కులు వచ్చిన బీసీలకు ఉద్యోగాలు రాకుండా అతి తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణాలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. మొన్న జరిగిన డీఎస్సీ పరీక్ష ఫలితాల్లో బీసీ,ఎస్సీ,ఎస్టీ అభ్యర్థుల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణాలకు ఉద్యోగాలు వచ్చాయని గుర్తు చేశారు.

# ఎన్నికల సమయంలో పట్టుబడి చేసిన మద్యం ధ్వంసం

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి**

సోమవారం రోజు గరిడేపల్లి పోలీసు స్టేషన్ నందు గత అసెంబ్లీ మరియు లోక్ సభ ఎన్నికలలో మొత్తం 48 కేస్ లలో పట్టుబడిన మద్యం మరియు నాటు సారాయి ని సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ సూపరింటెంట్ అనుమతితో హుజూర్ నగర్ ఎక్సైజ్ యస్ ఐ వెన్నెల మరియు వారి సిబ్బంది మరియు గరిడేపల్లి యస్ ఐ నరేశ్ మరియు సిబ్బంది సమక్షంలో 111 లీటర్ల నాటుసారా, 185 లీటర్ల మద్యం ధ్వంశం చేయడం జరిగింది. ఈ ధ్వంస కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ ఐ వెన్నెల, గరిడేపల్లి యస్ ఐ నరేష్, ఎక్సైజ్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఉమ్మడి జిల్లాస్థాయి ఆటల పోటిలలో ప్రతిభ కనపరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులు



**కమలాపూర్ అక్షిత ప్రతినిధి (అక్టోబర్ 21)**

కమలాపూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు ఉమ్మడి జిల్లా స్థాయిఆటల పోటీలలో పలు విభాగాలలో ప్రతిభ కనబరిచారు అండర్ 17 వాలీబాల్ లో ఎం సంగీత ఫస్ట్ ఇయర్ విద్యార్థిని ఉమ్మడి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి పోటీలకు సెలెక్ట్ అయింది. అండర్ 17 వాలీబాల్ ఆటలలో ఉమ్మడి జిల్లా స్థాయిలో ఎంపీసీ ఫస్టియర్ నాగమణి ద్వితీయ స్థానంలో నిలిచింది పురుషుల విభాగంలో అండర్ 17 రెజ్లింగ్ పోటీలలో నైన్త్ క్లాస్ విద్యార్థి వినీల్ కుమార్ ఉమ్మడి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికయ్యాడు మరి కొంత మంది కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు, కమలాపూర్ మోడల్ స్కూల్ నుండి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలకు ఎన్నికైన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు ప్రిన్సిపాల్ తెలిపారు.

# దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎస్పీకి వినతి

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో దసరా పండుగ రోజు కనకదుర్గమ్మ ఉత్సవాలలో దళితులపై ఆధిపత్య బీసీ గౌడ సామాజిక వర్గం మూకుమ్మడిగా దాడి చేసిన ఘటనపై నిష్పక్షపాత విచారణ జరపాలని,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులోని నిందితులను అరెస్టు చేయాలని,దళిత మహిళలపై అక్రమంగా నమోదు చేసిన 307 కేసు ఎత్తివేసి వారిని విడుదల చేయాలని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిఈ ఘటనపై నిందితులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న కోదాడ డిఎస్పి కోదాడ రూరల్ సిఐ చిలుకూరు ఎస్సై లపై చర్య తీసుకోవాలని కోరుతూ ఈరోజు జిల్లా దళిత సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తల్లమల్ల హాస్సేన్ డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధికార ప్రతినిధి వంగూరి రమేష్ మాల మహానాడు జిల్లా నాయకులు వీర్జాల వేణు బొల్లెద్దు వినయ్ కట్ట మురళి మరియు బేతవోలు గ్రామ దళితులు పాల్గొన్నారు.



# కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు

## నూతన రెవెన్యూ చట్టం రాష్ట్ర ప్రజలకు వరం

## గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పూర్తిగా ఆశాస్త్రీయం

## ధరణితో రాష్ట్రంలోని 70 లక్షల మంది రైతుల్లో 50 లక్షల మంది భూ బాధితులే

## -తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు ద్వజం

## -ఖమ్మంలో గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ వీఆర్వోల పాత్ర అంశంపై

## రాష్ట్ర స్థాయి వర్క్ షాప్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న 'నూతన రెవెన్యూ చట్టం భూమాత తోనే రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా 70లక్షల మంది రైతులకు న్యాయం జరుగుతుందనీ, సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలతోనే పూర్వ వీఆర్వోలకు సముచిత స్థానం దక్కుతుందని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతులు వీఆర్వోలు అరిగోస పడ్డారని గరికె ఉపేంద్ర రావు గుర్తు చేశారు.ప్రధానంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా ఆశాస్త్రీయంగా తీసుకొచ్చిన మాయదారి ధరణి పోర్టల్ తో రాష్ట్రంలోని 50లక్షల మంది రైతులు బాదితులుగా మారిపోయారని బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ముఖ్యంగా దశాబ్దాలుగా గ్రామ స్థాయిలో సుమారు 64 రకాల విధులను నిర్వర్తించి ప్రభుత్వ ప్రతినిధులుగా గౌరవంగా బతికిన వీఆర్వోల వ్యవస్థను నాటి సీఎం కేసీఆర్ అహంకార దోరణితో వీఆర్వోల వ్యవస్థను రద్దుచేయడమే కాకుండా రాష్ట్రంలోని 5,139 మంది ఏఆర్వోలకు ఉద్యోగ భద్రతలేక తీవ్ర మానసిక వేదనతో 178 మంది వీఆర్వోలు బలవన్మరణాలు మానసిక రుగ్మతలతో చనిపోయారని ఇవన్నీ గత ప్రభుత్వం తీసుకున్న వీఆర్వోల వ్యవస్థ రద్దు ఫలితమేనని తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు అన్నారు.వీఆర్వో వ్యవస్థ రద్దు చట్టం, 2020 ప్రకారం వీఆర్వోలను జూనియర్ అసిస్టెంట్ తత్సమాన పోస్టుల్లో నియమించాల్సి ఉండగా కొన్ని ప్రభుత్వ శాఖలలో శాంక్షన్లు పోస్టులు లేక జూనియర్ అసిస్టెంట్ కంటే తక్కువైన తోటమాలి/వార్డ్ ఆఫీసర్/ రికార్డ్ అసిస్టెంట్ /స్టోర్ కీపర్/కంప్యూటర్ ఆపరేటర్/హాస్టల్ వర్కర్/లైబ్రేరియన్/డ్రైవర్లు / వంట మనిషి/కామటి / స్వీపర్ వంటి పోస్టుల్లో నియమించారని గరికె ఉపేంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ లో గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ, వీఆర్వోల పాత్ర. అంశంపై రాష్ట్ర స్థాయి వర్క్ షాపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికె ఉపేంద్రరావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన రెవెన్యూ చట్టం భూమాత తోనే రాష్ట్రంలోని రైతులకు, సమాన్య ప్రజలతో పాటు పూర్త వీఆర్వోలకు సముచిత స్థానం కలుగుతుందన్నారు. అందుకే కొత్త ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల పార్ట్ బీ తో 18లక్షల మంది రైతులు బాధితులుగా మారిపోయారని కాస్తు కాలం తొలగించడంతో మరో 9 లక్షల మంది రైతులు బాధితులుగా మారిపోయారనీ మొత్తం మీద రాష్ట్రంలోని సుమారు 70లక్షల మంది రైతుల్లో ఏకంగా 50లక్షల మంది రైతులు బాధితులుగా మారిపోయారని గరికె ఉపేంద్రరావు విమర్శించారు.

### కొత్త ప్రభుత్వంపై కోటి ఆశలు

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా తీసుకొస్తున్న భూమాత చట్టంతో గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించుకునేలా వెసులుబాటు కల్పించడానికి వీలుగా చట్టం రూపొందించడం గొప్ప వరమని గరికె ఉపేంద్ర రావు అన్నారు. మండల డివిజన్ జిల్లా స్థాయిలో రెవెన్యూ కోర్టులు ఏర్పాటు చేసేలా రూపకల్పన చేయడం శుభ పరిణామమని అన్నారు. సమస్త రైతుల భూముల పరిరక్షణ ప్రభుత్వ భూముల పరిరక్షణ, కట్టుదిట్టమైన చర్యలకు భూమాత చట్టంతోనే సాధ్యమని స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలోనే రెవెన్యూ పరమైన విధులు నిర్వర్తించడానికి ఒక అధికారిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు హర్షించదగిన విషయమన్నారు. ప్రతి 2 వేల జనాభాకు ఒక సహాయకుడు 10,954 రెవెన్యూ గ్రామాలుగా సుమారు 16 వేల క్లస్టర్లలో ప్రతీ క్లస్టర్కు ఒక ఉద్యోగిని నియమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వంలోని సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల సారథ్యంలో తీసుకొస్తున్న భూమాత చట్టం రెవెన్యూ వ్యవస్థలోనే ఒక సంచలన నిర్ణయమని ఈ చట్టం కోసం యావత్ రాష్ట్ర ప్రజలు వేయి కండ్లతో ఎదురు చూస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పాలన తీరుతో రాష్ట్రంలో చనిపోయిన 178 మంది వీఆర్వోల కుటుంబాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ సర్కారు మేలు మరువమని గరికె ఉపేంద్రరావు అన్నారు.

### వీఆర్వోల పాలిట శాపంలా మారిన గత బీఆర్ఎస్ పాలన

గత బీఆర్ఎస్ పదేండ్ల పాలన పూర్తిగా రైతులు వీఆర్వోల పాలిట ఓ పీడ కలలా శాపంలా మారిపోయిందని గరికి ఉపేంద్ర రావు అన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో నాడు ఉన్న 5,139 మంది వీఆర్వోలను జీఓఎంఎస్ నెంబర్ 29 ద్వారా 19 సెప్టెంబర్ 2020 ద్వారా వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి రెండేండ్ల పాటు వీఆర్వోలకు ఎలాంటి జాబ్ చార్ట్ లేకుండా పెట్టిదాకీరికి మానసిక వేధనకు గురిచేసిన కేసీఆర్ ప్రభుత్వం రైతులు, వీఆర్వోల ఉసురు తగిలి మట్టి కొట్టుకుపోయిందన్నారు. జీఓఎంఎస్ నెంబర్ 121 తేదీ 23 జులై 2022న రీడిప్లాయిమెంట్ చేస్తూ అర్ధరాత్రి వేళ కలెక్టర్ కార్యాలయాల్లో లాటరీ పద్ధతిన వీఆర్వోలను అందరినీ అమానవీయంగా నిర్దాక్షిణ్యంగా ఉద్యోగుల హక్కులు విస్మరించి వివిద అటానమస్ బాడీల్లోకి నెట్టివేసి చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. ఫలితంగా జూనియర్ అసిస్టెంట్ కంటే తక్కువైన తోటమాలి/ వార్డ్ ఆఫీసర్/ రికార్డ్ అసిస్టెంట్ /స్టోర్ కీపర్/కంప్యూటర్ ఆపరేటర్/హాస్టల్ వర్కర్/లైబ్రేరియన్/డ్రైవర్లు / వంట మనిషి/ కామటి / స్వీపర్ వంటి పోస్టుల్లో నియమించారని గరిక ఉపేంద్రరావు ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వో వ్యవస్థ రద్దు ఫలితంగా పీ ప్రొటెక్షన్ సర్వీస్ ప్రొటెక్షన్ కోల్పోయారని అన్నారు. గ్రామస్థాయిలో ప్రభుత్వ భూములు ఆస్తుల పరిరక్షకులుగా సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపిక ఎన్నికల విదులు ప్రొటోకాల్ ప్రొటోకాల్ ప్రకృతి విపత్తుల సమయంలో శాస్త్రీయమైన



అంచనాలు రూపొందించడంలో కీలక పాత్ర పోషించే వీఆర్వో వ్యవస్థ రద్దు చేయడంతో పాటు వారికి సంబంధంలేని శాఖలో విధులు నిర్వర్తించాల్సి రావడంతో పాటు ఆయా పని ప్రదేశాల్లో అనేక రకాల వివక్షలకు గురయ్యారని గరికి ఉపేంద్రరావు అన్నారు. వీఆర్వోలను లంచగొండులుగా అవినీతి పరులుగా కేసీఆర్ ప్రభుత్వం చిత్రీకరించి మానసిక హింసకు గురిచేసిందన్నారు. ఫలితంగానే రాష్ట్రంలో కేసీఆర్ పాలనలో 178 మంది వీఆర్వోలు ఆకాల మరణం చెందరనీ అయినా వారికి కారుణ్య నియామకాలు కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో చనిపోయిన 178 మంది వీఆర్వోల కుటుంబాల్లో వెలుగులు నింపిన కాంగ్రెస్ సర్కారు మేలు మరువలేమని ఉపేంద్ర రావు అన్నారు.నూతనంగా రూపుదిద్దుకుని అమలుకు సిద్ధంగా ఉన్న భూమాత తోనే రైతులకు రెవెన్యూ వ్యవస్థకు బలోపేతం అని గరికె ఉపేంద్ర రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినట్టుగా ప్రతీ రెవెన్యూ క్లస్టర్కు ఉద్యోగిని నియమిస్తామని చెప్పడం పూర్వ వీఆర్వోలకు గొప్ప వరమన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వీరుడు,మాజీ ఎమ్మెల్యే అమరజీవి కామ్రేడ్ ఓంకార్ కు ఘన నివాళి



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

సోమవారం రోజు మియాపూర్ డివిజన్ నడిగడ్డ తాండ ఎంసీపీ ఐ (యు) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎంసీపీ ఐ యు పార్టీ వ్యవస్థాపక నేత కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16 వర్ధంతిని కామ్రేడ్ దేవనూర్ నర్సింహా అధ్యక్షత న జరిగింది అనంతరం ఎం సి పి ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం తొలి దశ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకమైన పాత్ర పోషించిన వ్యక్తి కామ్రేడ్ మద్ధి కాయల ఓంకార్ చట్టసభలలో వరుసగా ఐదుసార్లుశాసనసభ్యునిగా ఉన్నంతకాలం బడుగు బలహీన ఆదివాసి గిరిజనుల, పీడిత ప్రజల గొంతుక అయినందుకు ప్రజలే కామ్రేడ్ ఓంకార్ ని అసెంబ్లీ టైగర్ ని సంబోధించారు.జనాభాలో 93% ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలైన బహుజనులకి రాజ్యాధికారం దక్కాలని కమ్యూనిస్టు పార్టీలను ఏకతాటిపై తీసుకువచ్చిన వ్యక్తి కామ్రేడ్ మద్ధికాయల ఓంకార్ అని అన్నారు. అలాగే తేది 28-10-2024 నాడు ఓంకార్ భవన్ బి ఎన్ హల్ లోబహుజనులకు రాజ్యాధికారాన్ని కాంక్షిస్తూ అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపైపార్టీ గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం ఉంటుంది. కాబట్టి పార్టీ కార్యకర్తలు బహుజనవాదులు పెద్ద ఎత్తున పాల్గొని వర్ధంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుచున్నాము ఈ కార్యక్రమం పార్టీ మియాపూర్ డివిజన్ కార్యదర్శిఇస్లావత్ దశరథ్ నాయక్, జిల్లా కమిటీ సభ్యులు డి లక్ష్మి, నర్సింహా, డివిజన్ కమిటీ సభ్యులు ఎస్.కె గౌసియా బేగం, గ్రామ సభ్యులు,ఖైరు నిషా సాబేగం, చాన్ బి, ముఖేశ్వరి, జెబునిషా బేగం, రాములు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన సీపీ

**వరంగల్, అక్షిత బ్యూరో:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని హనుమకొండ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక భీమారంలోని శుభం కళ్యాణ వేదిక లో ఎంజియం రక్తనిది సహకారంతో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రారంభించారు. హనుమకొండ, కాజీపేట్, కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలోని యువకులు, పోలీస్ అధికారులు ఉత్సాహం ఈ రక్తదాన పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అనంతరం రక్తదానము చేసిన వారికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లు, హెల్టీ డ్రింక్స్ అందజేశారు.
ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా,ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్లు రవికుమార్, సత్యనారాయణ రెడ్డి, సతీష్, యం. జి. యం రక్తనిది ఇంచార్జ్ ఆశతో పాటు ఎస్. ఐ లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

**చేర్యాల అక్టోబర్ 21 అక్షిత ప్రతినిధి:**

రైతులు పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి మధ్యవర్తి దళారులను నమ్మి మోసపోవద్దని జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. చేర్యాల మండలంలోని ముస్త్యాల గ్రామంలో ఐకేపీ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకట చారి తో కలిసి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే అమ్ముకోవాలని కోరారు, వరి ధాన్య మార్కెట్లలో రైతులకు ఏ సమస్య వచ్చినా డైరెక్టర్ లు, ఐకేపీ సిబ్బంది దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈకార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, సంబంధిత అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు, తాజా మాజీ ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఫౌడేషన్ అధినేత జన్మదినం సందర్భంగా మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఏ.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఫౌండేషన్ అధినేత రేవంత్ రాజ్ 25 వ జన్మదినం సందర్భంగా సోమవారంరోజు ఫౌండేషన్ అధ్వర్యంలో శేరిలింగంపల్లి రైల్వే స్టేషన్ వద్ద ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ఏర్పాటు చెయ్యటం జరిగింది ఈ యొక్క కార్యక్రమం లో కేర్ హాస్పిటల్స్ మరియు స్మార్ట్ విసియన్ అయ్ హాస్పిటల్ వారి భాగస్వామ్యంతో ఉచిత మెగాహెల్త్ క్యాంప్ లో కంటి పరీక్షలు రక్తదానం కార్డియాలజిస్ట్ జనరల్ చేకప్ లు ఏర్పాటు చేశారు అదే విధంగా ఏఆర్ ఫౌడేషన్ ఏర్పాటు చేసి నేటితో ఏడు సంవత్సరాలు అవుతుందని ఫౌండేషన్ అధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు తన జన్మదినం పురస్కరించుకుని సాంస్కృతిక నృత్యం లో అలరించిన చిన్నారులను సత్కరించి బహుమానాలు అందించిన ఏఆర్ ఫౌండేషన్ అదినేత రేవంత్ రాజ్ ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ మెంబర్ సీ. యాదగిరీ గౌడ్. హెూప్ ఫౌండేషన్ అధినేత కొండా విజయ్, అనిల్, రాజు శెట్టి , ఏఆర్ ఫౌండేషన్ సభ్యులు కరణ్ రాజ్ కళ్యాణ్ సాయిగౌడ్ సూర్య. చింటూ వికాస్ గౌడ్ హనుమంతు రామ్ పాల్గొన్నారు.




# ఇంటింటికి సీపీఎంతో విస్తృత ప్రచారం

## డిసెంబర్ 3, 4 మిర్యాలగూడలో సీపీఎం జిల్లా మహాసభలు

## ప్రభుత్వాల విధానాలపై ప్రజా ఉద్యమాలు చేయాలి

## మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

డిసెంబర్ 3, 4న మిర్యాలగూడలో సీపీఎం జిల్లా 21వ మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజి జూలకంటి రంగారెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక బృందావన్ గార్డెన్ లో సిపిఎం జిల్లా మహాసభల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమాలకు నిలయంగా మారిన జిల్లాలో ఎర్రజెండాకు పేద ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని తెలిపారు. నోట్ల రాజకీయాలు వచ్చిన ప్రస్తుత తరుణంలో మిర్యాలగూడలో జిల్లా మహాసభలు నిర్వహించడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. సమస్యల కోసం చేసిన ప్రజా ఉద్యమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకొస్తామన్నారు. ప్రజా ఉద్యమాలతోనే పార్టీ బలోపేతం అవుతుందని కార్యకర్తలు దానికోసం కృషి చేయాలని కోరారు. ఇంటింటి సిపిఎం ద్వారా జిల్లా మహాసభల ప్రాధాన్యతను ప్రజలకు వివరించి రాజకీయంగా చైతన్య పరచాలని కోరారు. డిసెంబర్ 2న జిల్లా మహాసభల సందర్భంగా పదివేల మందితో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. మహాసభలు విజయవంతం కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు.



మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పన్నంగా అప్పజెప్తున్నారని ధ్వజమెత్తారు. మోడీ ప్రభుత్వంపై దేశవ్యాప్తంగా వ్యతిరేకత మొదలైందని విమర్శించారు. ప్రజా సమస్యలు గాలికి వదిలేసి మత రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేసి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. దానికోసం ప్రజా ఉద్యమాలతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పుకొట్టేందుకు ఉద్యమాలు చేయాలన్నారు. జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ , సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, లక్ష్మీనారాయణ, కందల ప్రమీల, బండ శ్రీశైలం, సయ్యద్ హాషం, కూన్రెడ్డి నాగిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, బావండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, వినోద్ నాయక్, ఆయూబ్, చౌగాని సీతారాములు, ఎండి అంజద్, తిరుపతి రామ్మూర్తి, ఎండి.సలీం, సత్తయ్య, అవుతా సైదులు, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శులు, ప్రజాసంఘాల బాద్యులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**వేములపల్లి అక్షితన్యూస్:**

రాష్ట్ర అభివృద్ధి రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి యనమల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యేబత్తులలక్ష్మారెడ్డి-బిఎల్ ఆర్ అన్నారు. సోమవారం వేములపల్లిమండలంసల్కునూరు గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణంలో నాబార్డ్ సహాయంతో ఎస్ఎంసి పథకం కింద 24 లక్షల 33 వేల900వందలరూపాయలవ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న 30 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదామును ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గడ్డం స్ఫురధర్ రెడ్డి తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సహకార సంఘాలు వ్యవస్థ నిర్వీరమై పోయిందని రైతులకు గిట్టుబాటు ధర అందించి సహకార సంఘాలను బలోపేతం చేయాలనే లక్ష్యంతో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకార సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంజరిగిందనిగుర్తుచేశారు.

ఎద్దేడ్చినవ్యవసాయం,రైతుఏడ్చినదేశంబాగుపడదనిభావించి తెలంగాణ లో కాంగ్రెస్, పార్టీప్రజాప్రభుత్వం అధికారులకు వచ్చిన అనతి కాలంలోనే రైతుల రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయడం జరిగిందన్నారు. సల్కునూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో మౌలిక వసతుల ఏర్పాటుకు నిధులు కేటాయించాలని సహకార సంఘం చైర్మన్ గడ్డం స్ఫురదర్ రెడ్డి ఎమ్మెల్యే ను కోరగా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, పిసిసి సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షు డు తమ్ముడబోయిన అర్జున్,వేముల పల్లి మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులుమాలికాంతరెడ్డి, గడ్డం వేణుగోపాల్ రెడ్డి, నాయకులు పుట్టల కృపయ్య,పోకల రాజు, మారుతి వెంకటరెడ్డి, కర్ర ఇంద్రారెడ్డి, రావు ఎల్లారెడ్డి, ఇరుగు వెంకటయ్య, దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి,పుట్టల శ్రీనివాస్, బీరెల్లి సతీష్ రెడ్డి,పిల్లల సందీప్, చింతకాయల సతీష్, సైదులు, సత్తిరెడ్డి,అంకిపాక రాజు,గడ్డం రావులమ్మ వెంకన్న యాదవ్,పోరెడ్డి వెంకటరెడ్డి, బిక్షం,వెంకటాచారి,సహకార సంఘం కార్యదర్శులు ఆకిటి నరేష్, బోయిన పల్లి రవీందర్ రావు,తోపాటుసహకా ర సంఘం పాలకవర్గ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

